ఆగస్ట్ 2005
Rs. 12 /-



చందమామ

జీ-మేన్
సాహసకృత్యాలను
ఈ సంచికలో చదవండి
G-man

అల అలగా రాశులుగా

నవీనంగా విస్తరించబడిన పోతీస్ ప్యాలెస్‌లో, దిగ్భ్రమ కలిగించే రీతిలో అలఅలగా, రాశులుగా వస్త్రాల సేకరణ. పట్టుచీరెలు, సల్వార్లు, పురుషుల వస్త్రాలు, పిల్లల దుస్తులు. ఇవన్నీ మీకు 5-50% ఆషాఢ తగ్గింపు ధరలలో ఆగస్ట్ 16 వరకు.

ఆషాఢ

తగ్గింపు
5-50%



POTHYS

Aalayam of Silks

Panagal Park, T. Nagar, Chennai - 600 017. Ph: 2431 0901 www.pothys.com e-mail: info@pothys.com



చందమామ సంపుటి: 58 ఆగస్ట్ 2005 సంచిక:8



ఈ సంచికలో...

ఈ నెల విశేషాలు









SUBSCRIPTION

For USA and Canada
Single copy $2
Annual subscription $20

Remittances in favour of Chandmama India Ltd.
to
Subscription Division
CHANDAMAMA INDIA LIMITED
No. 82, Defence Officers Colony
Ekkatuthangal,
Chennai - 600 097
E-mail :
subscription@chandamama.org

చందా

ఎయిర్ మెయిల్ ద్వారా అన్నిదేశాలకు పన్నెండు సంచికలు రూ: 900

ఇండియాలో బుక్‌పోస్ట్ ద్వారా రూ. 144.00

చందా డబ్బు డిమాండ్ డ్రాఫ్టు ద్వారాగానీ, మనిఆర్డర్ ద్వారాగానీ 'చందమామ ఇండియా లిమిటెడ్' పేరిట పంపండి.

For booking space in this magazine please contact:
CHENNAI Shivaji : Ph : 044-22313637 / 22347399
Fax: 044-22312447, Mobile : 9841277347
email : advertisements @chandamama.org
DELHI : OBEROI MEDIA SERVICES, Telefax (011) 22424184
Mobile : 98100-72961, email : oberoi@chandamama.org



వ్యవస్థాపకులు
బి. నాగిరెడ్డి - చక్రపాణి

విజయానికి తొలిమెట్టు

ఎవరెస్టు శిఖరం ఇటీవల వార్తలలో ప్రముఖంగా చోటు చేసుకున్నది. ఆ మంచు కొండ శిఖరం మీదికి హెలికాప్టర్ దిగిందని ఒక వార్త. ఒక షేర్పా పదిహేనోసారి ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి ప్రపంచ రికార్డు సృష్టించాడు. భారతీయ సైన్యానికి చెందిన ఒక మహిళా బృందం మొట్టమొదటి సారిగా ఆ శిఖరాన్ని అధిరోహించింది. ఒక నేపాలీ జంట ఆ మంచు కొండ శిఖరం మీద నిలబడి మూడు ముళ్ళు వేసుకుని వివాహ బంధాన్ని ఏర్పరచుకున్నది. ఇరవై నాలుగు మంది గల చైనా యువకుల బృందం ఒకటి కొత్తగా శిఖరం ఎత్తును కొలవడానికి పూనుకున్నది. ఈ వార్తలన్నిటినీ చదువుతూంటే ఎవరెస్టు శిఖరం ఎత్తు కుంచించుకు పోలేదు కదా! అన్న అనుమానం కూడా తలెత్తుతుంది!

యాభైరెండు సంవత్సరాలకు పూర్వం ఎడ్మండ్ హిల్లరీ, టెన్సింగ్ నార్గే ఎవరెస్టు శిఖరం మీద మెట్టమొదట కాలు మోపేంతవరకు, దాన్ని అధిరోహించడం అసాధ్యమన్న విన్యాసింగానే భావిస్తూ వచ్చారు. ఇప్పుడు అలాకాదు. చాలినంత శారీరక దార్ఢ్యం, మానసిక స్థైర్యం కలిగివుండి, నిర్దుష్టమైన పథకం రూపొందించుకుని పట్టుదలతో శిక్షణ పొందినట్టయితే, మనిషికి అసాధ్యమంటూ ఏదీ లేదని ఇటీవలి విజయాలు మళ్ళీ మళ్ళీ నిరూపిస్తున్నాయి. వ్యక్తిగతమైన ప్రతి ప్రయత్నంలోనూ మనసు ప్రధానమైన పాత్ర వహిస్తుంది. ఏ పనిలోనైనా విజయం సాధించాలంటే ఏకాగ్రత చాలా అవసరం. ఇదే విజయానికి తొలిమెట్టు. అందువల్ల పిల్లలు యోగాసనాల ద్వారా పసిప్రాయంనుంచే ఏకాగ్రతను పెంపొందించుకోవడానికి కొంత సమయం కేటాయించడం ఎంతైనా అవసరం. ఇది క్రమశిక్షణకు చాలా ఉపయోగపడుతుంది.

యాభైఎనిమిదవ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటూన్న మనదేశం-అప్పుడే మేధాశక్తిగల ఆరోగ్యవంతులైన పౌరులు నివసించే గొప్ప మానవ వనరులకు నిలయమైన దేశంగా ప్రశంసలు అందుకోగలదు.

సంపాదకుడు : **విశ్వం**

Visit us at : http://www.chandamama.org



పాఠకులకు కథల పోటీ (జనవరి)

ఉత్తమ బహుమతి పొందిన ముగింపు!



చదువు విలువ!

పడవవాడి ప్రశ్న విన్న పండితుడు చిన్నగా నవ్వి, "రాత్రుల్లో చందమామ నుంచి వెలువడే వెన్నెల ఆకాశం నిండా పరుచుకుంటు ఉంది గనక, అది వెయ్యిరెక్కలు గల పిట్ట అనీ; పగటి పూట కనిపించదు గనక అది నిద్రపోతుందనీ నీ ఉద్దేశం. నీ ప్రశ్నకు సమాధానం చందమామ. నిజానికి ఈ విశాల విశ్వంలో మనం చూడగలిగినవి, చూడలేనివి నక్షత్రాలు, గ్రహాలు ఎన్నెన్నో పరిభ్రమిస్తున్నాయి. అతి ప్రకాశవంతమైన సూర్యుడి కాంతిలో అవి మన కంటికి కనిపించవు. అంత మాత్రాన అవి పగలు నిద్రపోతున్నట్టు కాదు కదా? ఇవన్నీ తెలుసుకోవాలంటే శాస్త్రజ్ఞానం కావాలి. అందుకు బాగా చదువుకోవాలి," అన్నాడు.

తన ప్రశ్నకు పండితుడు సమాధానం చెప్పలేడనీ, ఆయన నుంచి రెండు రూపాయలు పుచ్చుకోవచ్చుననీ ఆశించిన పడవవాడు, "నన్ను క్షమించండయ్యా," అన్నాడు.

అంతలో పడవ తీరం సమీపించడంతో పండితుడు, "ఇంతకూ పడవ బాడుగ ఎంత?" అని అడిగాడు. "ఒక్క రూపాయి బాబూ," అన్నాడు పడవవాడు. "అరె, నువ్వు కూడా నా ప్రశ్నకు సరైన సమాధానం చెప్పావు. కాబట్టి నువ్వు నాకు రూపాయి ఇవ్వనవసరం లేదు. ఇదిగో ఈ రూపాయి నీ బాడుగ. ప్రయాణం విసుగు లేకుండా జరిగినందుకు ఈ రూపాయి నీకు బహుమానం," అంటూ పండితుడు రెండు రూపాయలు పడవవాడి చేతిలో పెట్టాడు.

పండితుడి ఔదార్యానికి పడవవాడు మనసులో కృతజ్ఞతలు చెప్పుకుంటూ చేతులు జోడించాడు.

కుప్పిలి రాజేష్, సన్ ఆఫ్ ఎం. రామకుమారి
ఫ్లాట్ 45, ఇం. నెం. 1-2, గాంధీనగర్,
బోడసింగిపుట, గజపతి నగరం - 535 270, విజయ నగరం జిల్లా (ఆం.ప్ర)



కూర్మన్న తెలివి

తాడిపత్రి గ్రామంలోని ఒక భూస్వామి దగ్గర, కూర్మన్న అనేవాడు వ్యవసాయపు పనులతో పాటు, పట్నానికి వెళ్ళి ఆయన ఇంటికి అవసరం అయిన సరుకులు కొని తెస్తూండేవాడు.

కూర్మన్న మంచి మాటకారి అనీ, చాలా తెలివైనవాడనీ గ్రామస్థులు మెచ్చుకుంటూండేవాళ్ళు. ఐతే, వాడు మాత్రం దిగులుగా ముఖం పెట్టి, "మీరు మెచ్చుకునేంత తెలివిగల వాణ్ణవునో కాదో నేనెరగను. ఒకవేళ మీరనేది నిజమైతే, ఆ మాటకారితనం, తెలివీ నన్ను బతుకుబాటలో ఒక్క మెట్టయినా పైకెక్కించడంలేదు. భూస్వామి ఇచ్చే చాలీచాలని బత్తెంతో బతుకీడుస్తున్నాను. ఎండనక, వాననక కష్టపడే కూలీ నాలీ బతుకు!" అని వాపోతూండేవాడు.

ఇలా ఉండగా, భూస్వామికి ఉన్న నాలుగు ఎడ్ల జతలలో, ఒక జత ఎడ్లు వయసు మీదపడడంతో బండిలాగడం, పొలం దున్నడం లాంటి పనుల్లో మిగతావాటికి వెనకబడుతూండేవి. అందువల్ల మరొక జత గిత్తలను కొనడం అవసరం అనుకుని భూస్వామి తన పద్దెనిమిదేళ్ళ కొడుకు రంగయ్యనూ, కూర్మన్ననూ వెంటబెట్టుకుని, పక్క గ్రామంలో ప్రతి మంగళవారం జరిగే పశువుల సంతకు వెళ్ళాడు.

సంత జరుగుతున్న మైదానమంతా ఆవులూ, ఎద్దులతో పాటు, అందంగా బలంగా ఉన్న గిత్తలతో చాలా సందడిగా ఉన్నది. భూస్వామి తన కొడుకూ, కూర్మన్ననూ కూడా సలహా అడిగి రెండు గిత్తలను బేరమాడి కొని ఇంటికి తోలుకువచ్చాడు.

ఇంకా తొలకరి వానలకు రెండు, మూడు వారాల వ్యవధి ఉన్నదనగా రంగయ్య గిత్తలను బండిలాగడానికీ, ఇతర వ్యవసాయపు పనులకూ తయారు చేయడానికి పూనుకున్నాడు.

కూర్మన్న రంగయ్యను హెచ్చరిస్తూ, "చిన్న దొరా! గిత్తలు రెండూ మంచి చురుకైనవి.

డి. శంభుదాసు

మీరూ వయస్సుకు వస్తున్నవాళ్ళు గనక, వాటికి దీటైన చురుకుదనం కలవాళ్ళు. కనక బహు జాగ్రత్తగా వుండాలి!'' అని చెప్పాడు.

రెండు వారాలు గడిచినై ఒకనాటి ఉదయం రంగయ్య గిత్తలను కట్టిన బండితో పొలం దారిన వస్తుండగా, హఠాత్తుగా ఒక దారి ములు పిట్టతో అవి బెదిరి, ఎదురుగా వస్తున్న కూర్మన్న మీదికి బండిని లాగినై. ఆ సమయంలో కూర్మన్నకు తగిలింది చిన్న దెబ్బ అయినా, వాడు కాళ్ళూ చేతులూ చాచి గిలగిల తన్నుకోవడం ప్రారంభించాడు.

ఇది చూసిన గ్రామస్థులు, రంగయ్యను గట్టిగా కోప్పడి, కూర్మన్నను ఇంటికి చేర్చారు. ఇల్లు చేరినా వాడు వెర్రిచూపులు చూస్తూ పెద్దగా మూలగసాగాడు. ఇది చూసి, గ్రామస్థులు, వాడు ఇప్పట్లో ఏపని చేయడానికీ పనికిరాడని తేల్చుకుని, భూస్వామి దగ్గరికి వెళ్ళి సంగతి చెప్పి, "మిమ్మల్నే నమ్ముకున్న కూర్మన్నకు దురదృష్టవశాత్తు ఈ గతి పట్టింది. అతన్ని ఆదుకోవడం మీ బాధ్యత,'' అన్నారు.

గ్రామప్రజల మధ్య తనకు చెడ్డపేరు వస్తుందన్న భయంతో భూస్వామి కూర్మన్న ఇంటికి వచ్చి వాణ్ణి పరామర్శించి, కూర్మన్న భార్యకు రెండు వేలిచ్చి, "ఇది నా కొడుకు తనకు చేతకాని పనికి పూనుకోవడం వల్ల జరిగింది. కూర్మన్న తిరిగి మామూలుగా అయ్యాక శ్రమతో కూడిన పను లేం చేయనవసరంలేదు. కర్ర పట్టుకుని అలా చేను గట్టు మీద నిలబడి పనివాళ్ళ మీద కాస్త పెత్తనం చెలాయిస్తే చాలు!'' అన్నాడు.

భూస్వామి దయకు కళ్ళు చెమ్మగిల్లిన కూర్మన్న భార్య, వాడితో, "చూశావా పెద్ద దొర ఎంత జాలికలవాడో. ఇకనైనా కాళ్ళు దెబ్బ తిన్నవనే కపటనాటకం మాని పనిలోకి పో,'' అన్నది.

దానికి కూర్మన్న చిన్నగా నవ్వుతూ, "ఇప్పుడే లేచి నడవడం ప్రారంభిస్తే, గ్రామస్థులు నన్ను మోసకారికింద జమకట్టేస్తారు. కనీసం ఒక నెల రోజుల పాటు సుఖంగా నన్ను ఇంట్లో పడుకోనివ్వు. ఇన్నాళ్ళ చాలీ చాలని బత్తెం ఇస్తూ పిసినారితనంతో మనల్ని వేధించిన భూస్వామి నుంచి ఇప్పుడైనా వడ్డీతో సహా వసూలు చేయగలిగాం. అందుకు సంతోషించు,'' అన్నాడు.





తుమ్మలచెరువు పిశాచం

కమల అత్తవారింటికి కాపురానికి వచ్చిన వారం రోజుల్లోనే, భర్త భద్రం పరమ బద్ధకస్తుడని గ్రహించింది. పొలం పనులన్నీ అరవై దాటిన మామ మాధవయ్య చూసుకునేవాడు.

భద్రం బాగా పొద్దు ఎక్కాక నిద్రలేచి, భోజనం చేసి ఊళ్ళో అక్కడా ఇక్కడా తిరిగి చీకటి పడ్డాక భోజనం వేళకు ఇల్లు చేరేవాడు.

భద్రం దినచర్య భరించలేక ఒక రోజు కమల, “మామగారి వయసు అయిపోయింది. ఇకపై పొలం పనులు నువ్వు చూసుకుని, ఆయనకు కాస్త విశ్రాంతి ఇవ్వకూడదూ,” అన్నది కాస్త మందలింపుగా.

ఈ మాటలకు భద్రం ఫెళ్ళుమంటూ నవ్వి, “నువ్వు వచ్చాక ఆయనకు వంటపనీ, ఇంటిపనీ తప్పి, బోలెడు విశ్రాంతి దొరుకుతున్నది!” అనేశాడు.


ఇలా లాభం లేదని కమల, ఆ రోజు చీకటి తోటే పొలానికి బయలుదేరిన మాధవయ్యతో, “మీ అబ్బాయిని కూడా మీ వెంట తీసుకు వెళ్ళండి. ఎన్నాళ్ళని మీరు ఒంటరిగా కష్టపడతారు!” అన్నది.

దానికి మాధవయ్య అదోలా నవ్వి, “చిన్నప్పుడే తల్లిని పోగొట్టుకున్నాడని అల్లారుముద్దుగా పెంచాను. వాడి చేత పొలం పనులు చేయించడం, నాకు బాధగా ఉంటుంది. నిద్ర లేపకు, వాణ్ణలా సుఖంగా నిద్రపోనియ్యి,” అంటూ పొలానికి వెళ్ళిపోయాడు.

అయితే, ఆ సాయంత్రం పొలంలో త్రాచుపాము ఒకటి కాటువేసింది. గ్రామవైద్యుడూ, పాము మంత్రగాళ్ళ చికిత్స ఫలించక, మాధవయ్య ఆ రాత్రి కాలంచేశాడు. ఆ తర్వాత వారం రోజులు జరిగినా భద్రం దినచర్యలో ఎలాంటి మార్పూ రాలేదు.

కమల ఒకనాటి మధ్యాహ్నం భద్రానికి అన్నం వడ్డిస్తూ, “ఇకపై పొలం పనులు నువ్వు చూసుకోకపోతే ఎలా? మామగారూ లేరు. ఇప్పటికే నాట్లు వేయడం ఆలస్యమైంది,” అన్నది.

మాచిరాజు కామేశ్వరరావు



"ఈ పొలం పనుల గొడవలు నా దగ్గర తీసుకురాకు," అన్నాడు భద్రం చిరాగ్గా.

"బాగుంది! ఇల్లు గడవడం ఎలా? నువ్వూ మారాలి, తప్పదు," అన్నది కమల.

"నేను మారేది లేదు. ఆ పనులేవో నువ్వే చూసుకో," అంటూ భోజనం ముగించి ఊళ్ళోకి వెళ్ళిపోయాడు భద్రం.

కమల తెల్లబోయింది. భర్తలో మార్పు ఎలా తీసుకురావాలో ఆమెకు ఎంత ఆలోచించినా అర్థం కాలేదు. ఏం చేయాలో తెలియక ఆమె తెగని ఆలోచనల్లో పడి రాత్రి వంట చేయడం కూడా మర్చిపోయింది.

చీకటి పడి భద్రం వస్తూనే, "ఆకలి దంచేస్తోంది! త్వరగా భోజనం వడ్డించు," అన్నాడు.

కమల కోపంగా, "నువ్వు పొలం పనులు పట్టించుకోవడం మానావు. మనమేం జమీందార్లం కాదు, కూర్చుని తినాలంటే ఎలా కుదురుతుంది. నేను వంట చేయలేదు. ఇకపైన నువ్వు కష్టపడి పొలం పనులు చేస్తేనే, నేను వంట చేసేది," అన్నది.

భద్రం రుసరుసలాడుతూ భార్యను కొట్టబోయే వాడిలా చూసి, ఇంట్లోంచి బయలుదేరాడు. చీకట్లో ఎటు పోతున్నదీ చూసుకోకుండా, అడవినానుకునివున్న తుమ్మల చెరువు దగ్గరకు వచ్చేశాడు. చెరువు గట్టు మీద చాలా తుమ్మచెట్లు గుంపుగా వుండడంతో, ఆ చెరువుకు తుమ్మల చెరువు అన్న పేరు వచ్చింది. గట్టు మీద అక్కడక్కడా ఊడలు దిగిన మర్రి చెట్లు కూడా కొన్ని ఉన్నవి.

"గ్రామంలో పొలం పుట్రావున్న రైతుల్లో ఒకణ్ణి! అలాంటి నేను ఆకలితో నకనకలాడుతూ రాత్రి వేళ చెట్టూ పుట్టకు తిరగడమా, ఛీ!" అంటూ ఎవర్నో తన్నబోతున్నట్టు కాలు ఝాడించబోయి, అంతలో రెండో కాలు పట్టు తప్పడంతో చెరువులో పడిపోయాడు.

ఈత రాని భద్రం చెరువునీట రెండు మునకలు వేసి, మూడో మునక వేయబోతూ, "ఇదే జీవితంలో చివరి క్షణం!" అనుకున్నాడు.

ఐతే, ఆ మరుక్షణం అతడి చేతికి ఒక మర్రి ఊడ అందింది. దాని సాయంతో భద్రం గట్టు మీదికి చేరాడు. అంతలో ఒక ఆడ పిశాచం అతణ్ణి, "ఎందుకు చావాలనుకున్నావు? నేను ఊడ అందించకపోతే, ఈపాటికి చచ్చివుండేవాడివి!" అన్నది కోప్పడుతున్నట్టు.

మొదట్లో పిశాచాన్ని చూసి భయపడిన భద్రానికి, దాని మాటలు వినగానే కాస్త ధైర్యం వచ్చింది. అతడు దానికి ఏం జవాబు చెప్పాలా అని ఆలోచించేంతలో పిశాచం, "ఏమైనా



మంచిపనులు చేసి పైలోకాలకు పోవాలని ఇక్కడ ప్రార్థన చేస్తు కుంటున్నాను. నీవల్ల అంతరాయం కలిగింది,'' అన్నది.

పిశాచి అలా అనగానే భద్రానికి, ఇదేదో సత్తెకాలపు పిశాచి అని అర్థమై పోయింది. అతడు విచారంగా ముఖం పెట్టి, ''నన్ను కాపాడి చాలా పుణ్యం మూటగట్టుకున్నావూ చిల్లిగవ్వ లేనివాడిని, పెళ్ళాన్ని ఎలా పోషించను?'' అంటూ మళ్ళీ చెరువులోకి దూకబోయి నట్టు నటించాడు.

వెంటనే పిశాచం, ''అంతపని చేయకు, ఆగు!'' అంటూ చెట్టు మీదికి ఎగిరి ఒక మూట తీసుకువచ్చి భద్రం చేతిలో పెట్టింది.

''ఈ డబ్బుతో సుఖంగా బతుకుతాను. నీ కోసం ఇంట్లో అందరం ప్రార్థన చేస్తాం,'' అని ఆనందంగా ఇంటిదారిపట్టాడు భద్రం.

భద్రం ఇల్లు చేరుతూనే డబ్బు మూట కమల ముందు పడేస్తూ, ''తలుచుకుంటే క్షణంలో డబ్బు గడించగలను. ఇది దొంగ సొమ్ముకాదు, ఆహా!'' అన్నాడు.

కమలకు కలిగిన ఆనందం అంతాయింతా కాదు. అయితే, భద్రం ఆమర్నాడు తను తెచ్చిన డబ్బులో కొంత జూదానికీ, మరి కొంత తనలాగే పనీపాటూ లేకుండా గాలికి తిరిగే మిత్రులకూ ఖర్చు చేసి ఇంటికి తిరిగొచ్చాడు.

''డబ్బు ఇలా ఎడాపెడా ఖర్చు చేస్తు ఎలా? వ్యవసాయం నచ్చకపోతే, ఏదైనా చిన్న వ్యాపారం ప్రారంభించు,'' అన్నది కమల.

''ఎవరైనా సలహాలు చెబితే, నాకు కోపం ముంచుకువస్తుంది, తెలుసా?'' అంటూ భార్య మీద విరుచుకుపడ్డాడు భద్రం.

ఈ విధంగా, తుమ్మల చెరువు పిశాచం ఇచ్చిన డబ్బు నెల తిరక్కుండానే ఖర్చయిపోయింది. భద్రం మళ్ళీ ఆ రాత్రి చెరువులో దూకబోతున్నట్టు నటించి, పిశాచం ఇచ్చిన డబ్బుతో తిరిగొచ్చాడు. భర్త డబ్బుతో రావడం చూసి కమల నిర్ఘాంతపోయింది.

వ్యసనాలు మరింతగా పెరగడంతో భద్రం, ఈసారి ఇరవై రోజుల్లోనే డబ్బంతా ఖర్చు చేసేశాడు. భర్తను కోప్పడి లాభంలేదని గ్రహించిన కమల, ''ఇంట్లో చిల్లి గవ్వ లేదు, ఏం చేసేట్టు?'' అన్నది శాంతంగా.

''ఏం చేసేట్టా? అలా చూస్తూండు మరి,'' అన్నాడు భద్రం భుజాలు ఎగరవేస్తూ.

ఆ రాత్రి మళ్ళీ తుమ్మల చెరువుకు బయల్దేరాడు భద్రం. కమల రహస్యంగా అతణ్ణి వెంబడించి, ఒక చెట్టు చాటున నిలబడి, అతడు పిశాచం నుంచి ఎలా డబ్బు

సింపాదిస్తున్నాడో కళ్ళారా చూసింది. భద్రం అలా చెరువు గట్టు దిగగానే, కమల తనూ చెరువులోకి దూకబోతున్నట్లు నటించింది.

పిశాచం వెంటనే, ''ఆగాగు! నీ కొచ్చిన కష్టమేమిటి?'' అంటూ కమలను అడ్డుకున్నది.

''నీవల్ల, ఏ ఆడదానికీ రాగూడని కష్టం వచ్చింది!'' అన్నది కమల కోపం నటిస్తూ.

''కష్టమా? నావల్లనా? నేనేంచేశాను?'' అంటూ ఆశ్చర్యపోయింది పిశాచం.

''నీవల్ల నా భర్త మరింత బద్ధకస్తుడుగా మారాడు. ఉన్నవాటికి తోడు మరికొన్ని కొత్త వ్యసనాలకు అలవాటుపడ్డాడు. యోగ్యత లేనివారికి సాయపడడానికి మించిన పాపం మరొకటి లేదు. ఆసంగతి నీకు తెలియదా?'' అన్నది కమల తీవ్రస్వరంతో.

''మంచి పని చేస్తున్నాననుకుని, మరింత పాపం మూటగట్టుకున్నానన్న మాట! నా పాపానికి పరిహారమేమిటో నువ్వే చెప్పు,'' అన్నది పిశాచం.

అప్పుడు కమల, తన భర్త చెరువులో మునిగి చావబోతున్నట్టు చేసుదంతా నటన అని పిశాచానికి చెప్పి, ఈసారి అతడు వస్తే ఏంచేయాలో వివరించింది.

పిదూను రోజుల్లో పిశాచం ఇచ్చిన డబ్బంతా ఎడాపెడా ఖర్చు చేసిన భద్రం, ఆ రాత్రి మళ్ళీ తుమ్మల చెరువులోకి దూకబోతున్నట్టు నటించాడు.

అది చూసి పిశాచం కీచుమంటూ నవ్వి, ''చేసినపాపాల నుంచి విముక్తి పొందేందుకు, ఎలాంటి వారికి సాయపడాలో, ఈ మధ్యనే తెలిసివచ్చింది. సోమరిగా తిరుగుతూ పెళ్ళాం కష్టం మీద బతకాలనుకునే నువ్వు మహాపాపివి! నీట మునిగి చచ్చే నీకు, ఇకపై ఈ చెట్టేగతి,'' అంటూ దూరంగా చీకట్లోకి ఎగిరిపోయింది.

పిశాచం మాటలకు భద్రం ఒళ్ళు జలదరించింది. తను చచ్చి పిశాచం అవుతాననే భయం భరించలేక పోయాడు. తల వంచుకుని ఇంటికేసి బయలుదేరాడు.

ఆ మర్నాడు చీకటి తోటే భద్రం పొలం పనులకు బయల్దేరడం చూసి, మనసులోనే తుమ్మలచెరువు పిశాచానికి కృతజ్ఞతలు చెప్పుకున్నది, కమల.





భల్లూక మాంత్రికుడు

22


[సామంతు సూర్యభూపతి, తన కోట రక్షణకై వెళ్ళాడు. మర్కటుడు కూడా కోటగోడ దూకి పారిపోయాడు. భల్లూకమాంత్రికుడు తన గుహ ముఖద్వారంలో ఉన్నాడని గ్రహించి రక్షించడానికి సొరంగమార్గం ప్రవేశిస్తుండగా, తలారి భల్లూకుడు అతణ్ణి అటకాయించాడు. మాంత్రికుడు అతణ్ణి నగర తలారివంటూ మంత్రదండంతో మెల్లగా తల మీద కొట్టి, సొరంగంలోకి వేగంగా వెళ్ళాడు. -తరవాత]

భల్లూక మాంత్రికుడు వెళ్ళిపోగానే, రాజు జితకేతు, కాళీవర్మకేసి చూసి, "ఇప్పుడు మనం ఏం చేయటం బాగుంటుంది? మీ అందరి సమక్షంలో సామంతు సూర్యభూపతి కుమార్తె, నా దత్తురాలని చెప్పాను. ఆమెను, మర్కటుడి గురువైన మిథ్యామిశ్రుడి నుంచి రక్షించవలసి ఉన్నది గదా? సైనికులను వెంట తీసుకుని అరణ్యానికి వెళదామా?" అన్నాడు.

"మహారాజా, వెంట సైనికులతో కోలాహలంగా అరణ్యం ప్రవేశించటమంటే, ఆ తాంత్రికుణ్ణి ముందుగానే హెచ్చరించటం అవుతుంది," అని, కాళీవర్మ అక్కడి నుంచి కదిలాడు. కాళీవర్మ వెనకగా, రాక్షసుడు ఉగ్రదండుడూ, నగర తలారీ బయలుదేరారు.

వాళ్ళు అరణ్యం ప్రవేశించే సరికి, వాళ్ళకు ఒకచోట పెద్ద ఎలుగుబంటు ఒకటి కనిపించింది. అది కొన్ని దుంపలనూ, పళ్ళనూ అడవితీగలతో కట్టి భుజానవేసుకుని, వేగంగా నడుస్తున్నది. కాళీవర్మ ఆశ్చర్యపోతూ, "ఉగ్రదండా! ఏమిటీ వింత?" అన్నాడు.

"ఇందులో వింత పడేందుకేమున్నది? ఈ ఎలుగుబంటు దుర్మార్గుడైన ఆ తాంత్రిక



మిత్రుడి పెంపుడు జంతువై వుంటుంది. మనం చడీ చప్పుడూ కాకుండా దీన్ని అనుసరించిపోతే, వాడెక్కడ వున్నదీ తెలుసుకోవచ్చు," అన్నాడు రాహుతుడు ఉగ్రదండుడు.

ముగ్గురూ ఎలుగుబంటు వెనకగా కొంత దూరం వెళ్ళేసరికి, ఒక చెట్టు కింద భల్లూకమాంత్రికుడూ, తెల్లని గడ్డంతో, బక్కచిక్కిన శరీరంతో, మెడలో రుద్రాక్షమాలలతో ఒక వృద్ధుడూ వాళ్ళ కంట బడ్డారు. సామంత సూర్యభూపతి వాళ్ళతో ఏదో మాట్లాడుతున్నాడు.

కాళీవర్మను అంతదూరాన చూస్తూనే భల్లూకమాంత్రికుడు లేచి నిలబడి, "శిష్యా కాళీ!" అంటూ పెద్దగా కేక పెట్టి, 'ఇదుగో, నా గురువు మా భల్లూకపాదుడు, ఇక్కడే వున్నారు! సూర్యభూపతి కుమార్తె అయిన కాంచనలతను తాంత్రికవిద్యావిశారదుడు కోటలో నుంచి అపహరించుకుపోయాడు. ఇప్పుడేం చేయబోతున్నామో?" అన్నాడు.

ఉగ్రదండుడు ముసిలి భల్లూకపాదుడి కేసి కోపంగా చూస్తూ, "నా అన్న కాలదండుడెక్కడ?" అని అడిగాడు.

భల్లూకపాదుడు మెడలోని రుద్రాక్షమాల కేసి ఒకసారి చూసుకుని, చిరునవ్వు నవ్వి, "ఈ ప్రశ్న అడగవలసింది నన్ను కాదు, తాంత్రిక విద్యావిశారదుణ్ణి! వాడు మందుమాకులతో నీ అన్నను మూగవాణ్ణి చేసి, నేను ఎలుగుబంటును వాహనంగా వాడుకుంటున్నట్టు, వాడుకుంటున్నాడు. వాణ్ణి ఈ అరణ్యంలో వెతికి పట్టగలిగితే, అక్కడ నీ అన్న కాలదండుడితోపాటు, రాజకుమార్తె కాంచనలత కూడా దొరుకుతుంది. మీలో అంత సాహసికులెవరు?" అన్నాడు.

కాళీవర్మ కత్తిపిడి మీద చెయ్యి వేసి, "ఆ సాహసం ఏదో నేనే చేసి, ఆ కాంచనలతను రక్షించటమే కాదు, ఆ తరవాత ఆ తాంత్రికుణ్ణి నిన్నూ, నా కత్తికి బలిచేస్తాను. మంత్రతంత్రాలు నేర్చిన దుష్టులెవరూ, ఈ ప్రాంతాల ప్రాణాలతో మనటానికి వీలు లేదు," అన్నాడు.

ఆ మాటలకు భల్లూకమాంత్రికుడు పళ్ళు కొరుకుతూ, మంత్రదండం పైకెత్తబోయేంతలో, సామంత సూర్యభూపతి అతణ్ణి వారించి, "కాళీవర్మా, ఈ భల్లూకపాదుడూ, ఈయన శిష్యుడైన భల్లూక మాంత్రికుడూ మనకు శత్రువులు కాదు. శంఖం ఊదుతూ, మాయామర్కటుణ్ణి గురువైన తాంత్రికుడి దగ్గరకు రావలసిందిగా హెచ్చరిస్తున్న, వాళ్ళ సేవకుణ్ణి పట్టుకునేందుకు, ఇంతకు ముందే


నాకు చాలా సాయం చేశారు. ఇదుగో, ఆ శంఖం! వాణ్ణి, ఎంత హింసి పెట్టినా తన యజమాని, ఎక్కడ వున్నదీ చెప్పలేదు. ఆ దుష్టుణ్ణి నా కత్తికి బలిచేశాను," అన్నాడు.

కాళీవర్మ శంఖాన్ని దూరంగా విసిరి వేసి, "రాజా స్వార్యభూపతీ! నువ్వు నిజంగా బలి పెట్టవలసింది, నీ కుమార్తెను అపహరించుకు పోయిన తాంత్రిక మిథ్యామిత్రుణ్ణి, వాడి సేవకుణ్ణి కాదు. సరే, మనం తలా ఒక వైపుకు పోయి, వాడి కోసం వెతుకుదాం, దొరక్క పోడు," అంటూ బయలుదేరాడు.

భల్లూకపాదుడు మెచ్చుకుంటున్నట్టు తలవూపి, భల్లూకమాంత్రికుడితో, "శిష్యా, నువ్వు నకు కావలసిన జాతకుణ్ణే పెట్టామా కాని, పరిస్థితులు అనుకూలించక ఎప్పన చేజారిపోయాడు. ఇప్పుడు మనం ఆ తాంత్రికుణ్ణి హితమార్చటంతో తప్తి పడదాం. ఇక కదలండి!" అన్నాడు.


ఆ వెంటనే ఎలుగుబంటును ఎక్కి భల్లూకపాదుడూ, అతడి శిష్యుడు భల్లూకమాంత్రికుడూ ఒకపక్కగానూ; రాక్షసుడు ఉగ్రదండుడూ, తలారీ, సామంతు స్వార్యభూపతీ మరొకపక్కగానూ అరణ్యంలోకి బయలు దేరారు.

కాళీవర్మ దారివెంట అడుగుల గుర్తు కోసం వెతుకుతూపోగా, ఒకచోట అతడికి మామూలు మనుషుల అడుగుల గుర్తులతో పాటు, అంతకు రెండు, మూడింతలున్న అడుగుల గుర్తులు కనిపించినై. వెంటనే అతడికి తాంత్రికుడి వెంటవున్న ఉగ్రదండుడి అన్న అయిన కాలదండ రాక్షసుడు గుర్తుకు వచ్చాడు.



ఆ దాపులలో ఎక్కడో తాంత్రికుడు స్థావరం ఏర్పరచుకుని మాటాడనుకుంటూ కాళీవర్మ పొదలచాటుగా నడుస్తూ మరికొంతదూరం పొయ్యే సరికి, అతడికి ఒక పెద్ద కొలనూ, అందులో వచ్చి పడుతున్న ఒక సెలయేరూ కంటబడినై. ఆ సెలయేటి ఒడ్డున పొడవాటి త్రిశూలం ఒకటి నేలలో గుచ్చబడి మెరుస్తూ ఉండటం చూసి కాళీవర్మ ఆశ్చర్యపడుతూ మరి కాస్త ముందుకు వెళ్ళాడు. కొలనులో ఒక వృద్ధ కాయుడు, నల్లని జులపాల జుట్టుతో, చిన్న గడ్డంతో అతడి కంటబడ్డాడు. వాడు కళ్ళు మూసుకుని, ఏదో మంత్రం జపిస్తున్నాడు.

వాడు మరెవరోకాదు, తాంత్రిక మిథ్యామిత్రుడని కాళీవర్మ వెంటనే గ్రహించాడు. అతడు కోపంతో పళ్ళు కొరికి, వేగంగా కొలను ఒడ్డుకుపోయి, "ఒరే, నువ్వేగదా, తాంత్రిక మిథ్యామిత్రుడివి? తాంత్రికుడికి మంత్రా



లతో ఏం పని? నన్నూ అపహరించుకువచ్చిన సౌర్యభూపతి కుమార్తె కాంచనలత ఎక్కడ?" అన్నాడు బిగ్గరగా.

మంత్రం జపిస్తున్నవాడు చప్పున కళ్ళు తెరిచి, కాళీవర్మకేసి తీక్షణంగా ఓమారు చూసి, "చెప్పకుండానే, నా పేరు గ్రహించావంటే నిశ్చయంగా తెలివైనవాడివే! నా శంఖం మోసే సేవకుణ్ణి, అరణ్యంలో ఇంతకుముందే ఎవరో చంపారని, నా శిష్యుడు భ్రాంతిమతి చెప్పాడు. ఆ చంపినవాడివి నువ్వు కాదు గదా?" అని అడిగాడు.

"ఆ సంగతి తరవాత చెపుతాను, కాంచనలతను ఎక్కడ దాచావు?" అంటూ కాళీవర్మ కత్తి దూయబోయేంతలో, పైనున్న చెట్ల కొమ్మల్లో మాయా మర్కటుడు కిచకిచమంటూ అరిచి, "తాంత్రిక గురో! వీడే కాళీవర్మ, పిచ్చి సాహసి! వేయి మాటలేల, ఈ క్షణానే వీడి ప్రాణాలు తీయటం మనకు క్షేమం!" అంటూ కొమ్మల్లోంచి కాళీవర్మకేసి దూకుతున్నంతలో, కత్తిదూసే వ్యవధిలేక, కాళీవర్మ చప్పున పక్కనే ఉన్న త్రిశూలాన్ని, మర్కటుడి కేసి పైకెత్తాడు.

మాయా మర్కటుడు ఆసరికే కొమ్మ మీది నుంచి రివ్వున కిందికి వస్తూ, బలంగా త్రిశూలాన్ని తాకటంతో, కాళీవర్మ చేతులు పట్టు తప్పి త్రిశూలం తిరిగి నేలలో గుచ్చుకుపోయింది. మర్కటుడు త్రిశూలం మీద కొరతపడిపోయి, బాధతో కాళ్ళూ, చేతులూ కొట్టుకుంటూ, "జై తాంత్రిక గురో! తిరిగి తమను చూసే భాగ్యం ఆ పైలోకంలోనే!" అంటూ అరవసాగాడు.

కాళీవర్మ ఒర నుంచి కత్తి లాగి, కొలను నీటిలో నిశ్చేష్టుడై చూస్తున్న తాంత్రికుడితో, "ఒరే, తాంత్రికాధమా! నన్నూ పూజించే భల్లూకేశ్వరుడి మీద, నిన్ని కొలను ఒడ్డునే నా కత్తికి బలిచేయబోతున్నాను. ముందు కాంచనలతను ఎక్కడ దాచావో, చెప్పు," అన్నాడు.

అంతవరకూ నిశ్చేష్టుడైవున్న తాంత్రికుడు చిరునవ్వు నవ్వి, చేతులు చాచి, గుప్పెళ్ళు మూసి తెరుస్తూ, తలను అటూ ఇటూ రకరకాలుగా తిప్పసాగాడు. ఆ వింతప్రవర్తనకు ఆశ్చర్యపోతూ, కాళీవర్మ కొలను నీటిలో దిగబోతున్నంతలో, వెనకవైపునుంచి, "యువకుడా, జాగ్రత్త! తాంత్రికుడు సైగచేస్తున్నది, మూగరాక్షసుడికి!" అన్న స్త్రీ కంఠం వినిపించింది.

కాళీవర్మ చప్పున వెనుదిరిగాడు. రాక్షసుడు ఉగ్రదంష్ట్రుణ్ణి పోలినవాడొకడు భుజాల


వీు దిను ంచి ఒక యు వతిని కిందికి దించి, అడవి ఏను గు లా ఒకసారి ఘీ ంకరించి, రాతి గద పైకెత్తి వేగంగా కాళీవర్మ కేసి వచ్చాడు. కాళీవర్మ మెరుపువేగంతో రాక్షసుడి దాడినుంచి పక్కకు తప్పుకున్నాడు . రా`స్ు డు కొలను ఒడ్డు ను న్న బు రదలో కాలు జారి, నీటిలో బోర్లా పడిపోయాూ డు . వాడి చేతిలో మణ్ను రాతిగద ఒడ్డు న పడిపోయి ంది.

రా`స్ు డు ఈసారి వు రింత పెద్దగా ఘీ ంకరించి, రెూ చేతు లను నేలకు ఊతంగాపెట్టి లేవబోతు న్నంతలో, కాళీవర్మ ఛెంగు న వు ందు కు దూ కి, రాతిగద తీసు కుని, వాడి తలవీు ద బలంగా కొట్టాడు . ఆ దెబ్బకు రా`స్ు డు భీకరంగా అరిచి, ప్రాణం కడబట్టి, నీటి ఒడ్డు న శవంలా పడిపోయాూ డు .

కాళీవర్మ, ఎటు పారిపోవటవూ అని దిక్కులు చూ స్తున్న తాంత్రిక వి ద్యావి ద్ు డి కేసీ ఓవూ రు చూ సి, రా`స్ు డు తెచ్చిన యు వతితో, ''ను వ్వేగదా, వూ ర్యభూ పతి కువూ ర్తె కాంచనలతమ్మా'' అన్నాడు .

ఆ యు వతి అవునన్నట్టు తల వు పి, ''తాంత్రికుడి ఇద్దరు `ువకులూ చచ్చినట్టు న్నది! వాణ్ణి ప్రాణాలతో వదలరాదు . నా దగ్గిర ఆయు ధం లేదు . నీ కత్తి నాకు ఇచ్చి, వూ గ రా`స్ు డి రాతిగద ను వ్వూ తీసు కో. ఈ దు ర్మా ర్గుణ్ణి వేటాడదాం,'' అన్నది.

కాళీవర్మ ఆ వూ టలకు పరవూ నందం చెంది, కత్తిని కాంచనలతకు ఇచ్చి, రాతి గదను భు జానపెట్టుకుని, కొలను నీట దిగి, తాంత్రికుడి కేసీ పోబోతు న్నంతలో, రాజు జితకేతు వు ఇద్దరు సైనికులతో అక్కడికి వచ్చి,



''కాళీ వర్మా, ఇది మొసళ్ళకొలను. వెంటనే ఒడ్డు కురా! ఆ తాంత్రికుణ్ణి వేటాడేందు కు నా సైనికులూ , నగర తలారీ, రా`స్ు డు ఉగ్రదండు డూ వస్తున్నారు ,'' అని ఆశ్చర్య పోతూ దిక్కులు చూ స్తున్న కాంచనలతను సవీు పించి, ''అవ్మూ , ను వ్వూనా దత్తు కువూ ర్తెవు! ఆ కారణంగా, నాకు నచ్చిన యువకు డికి, నిన్నిచ్చి వివాహిం చేసు హక్కు నాకు న్నది, అవునా?'' అన్నాడు .

కాంచనలత సిగ్గుపడు తూ , తల దించు కునేంతలో అక్కడికి సావు ంతు వూ ర్యభూ ప తితో పాటు ఎలు గు బంటు వీు ద భల్లూ క పాదు డూ , భల్లూ కవూ ంత్రికుడూ , తలారీ, ఉగ్రదండు డూ వచ్చారు .

వూ ర్యభూ పతి కన్నీళ్ళు పెడు తూ , తన కువూ ర్తెను సవీు పించి, ''అవ్మూ , నిన్ను తిరిగి ప్రాణాలతో కళ్ళచూ స్తానను కోలేదు ,'' అని

కాళీవర్మతో, ''కాళీవర్మా, నువ్వు మహావీరుడివి, సందేహం లేదు,'' అన్నాడు.


రాజు జితకేతుడు నవ్వుతూ, కాళీవర్మ చేయి పట్టుకుని, అతణ్ణి కాంచనలత దగ్గిరకు తీసుకువచ్చి, ''నా దత్తు కుమార్తె కాంచనలతకూ, ఈ క్షత్రియ యువకుడు కాళీవర్మకూ, ఇదే మీ అందరి సమక్షంలోనూ పాణిగ్రహణం చేయిస్తున్నాను. నా తదనంతరం ఇతడే చంద్రశిలానగరానికి రాజు!'' అన్నాడు.


అందరూ హర్షధ్వానాలు చేశారు. అంతలో కొలను నుంచి ఒక చావుకేక వినిపించింది. అందరూ అటు చూసేసరికి, ఒక పెద్ద మొసలితో తాంత్రిక విద్యావిద్రుడు చావుబతుకుల పోరాటం చేస్తున్నాడు. అది చూసీ భల్లూకమాంత్రికుడు ఉత్సాహంగా మంత్రదండాన్ని పైకెత్తి ఊపుతూ, ''భల్లూకపాదగురో! భల్లూకేశ్వరీదేవికి ఇక మీరే ప్రధాన పూజారులు! మీ విరోధి మొసలికి ఆహారం అయిపోతున్నాడు,'' అన్నాడు.

అందరూ చూస్తుండగానే మొసలి, తాంత్రిక విద్యావిద్రుణ్ణి నోటకరుచుకుని కొలను నీటమునిగిపోయింది. రాక్షసుడు ఉగ్రదండుడు, నీటి ఒడ్డుకు పోయి, ప్రాణం కడబట్టి పడిఉన్న కాలదండ రాక్షసుణ్ణి కూర్చోబెట్టి, ''అన్నా! ఇంతకాలంగా నిన్ను హింసిపెట్టిన తాంత్రికుడు మొసలికి ఎర అయిపోయాడు. ఇక లే!'' అంటూ వీపుకు గట్టిగా చరిచాడు.

రాక్షసుడు కాలదండుడు చప్పునలేచి నిలబడి, రెండు చేతులతో గొంతు గట్టిగా పట్టుకుని, కొలను కేసీ చూస్తూ కీచుమంటూ అరిచి, ''తమ్ముడూ, ఉగ్రదండా, ఆ తాంత్రికుడు చచ్చాడా? వాడు తినిపించిన విషాలతో, వాడంటే పుట్టిన భయంతో, ఇంతకాలంగా నేను మూగవాణ్ణయి పోయాను. ఇంత రాక్షసుణ్ణయి ననున్న ఎదిరించి, మూర్ఛపోగొట్టిన ఆ మహావీరుడెక్కడ?'' అంటూ పెద్ద అంగలు వేస్తూ పోయి, కాళీవర్మనూ, పక్కనే నిలబడి ఉన్న కాంచనలతనూ ఎత్తి, భుజాల మీద కూర్చోబెట్టుకున్నాడు.

భల్లూకమాంత్రికుడితో పాటు అక్కడ ఉన్నవారందరూ బ్రహ్మానందపడిపోతూ, హర్షధ్వానాలు చేశారు. – (అయిపోయింది)






బేతాళ కథలు

దేవనాథుడి దివ్యశక్తులు!

పట్టు వదలని విక్రమార్కుడు చెట్టువద్దకు తిరిగివెళ్ళి, చెట్టుపై నుంచి శవాన్నిదించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానం కేసీ నడవసాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, ''రాజా, ఇంత అర్ధరాత్రి వేళ కన్ను పొడుచుకున్నా కానరాని కటిక చీకట్లో, నువ్వు పడుతున్న శ్రమ ఎవరికైనా జాలికలిగిస్తుంది. ఇన్ని శ్రమలకు ఓర్చుస్తున్నావంటే, నువ్వు సాధించదలచిందేదో చాలా ఉత్తమ కార్యమే అనుకోవాలి. ఐతే, అందుకు నువ్వు ఎన్నుకున్న మార్గం కూడా, అంతే ఉత్తమ స్థాయికి చెందినదై వుండాలి కదా? అప్పుడే నువ్వు సాధించిన కార్యానికి సార్థకత లభిస్తుంది. ఈ ధర్మసూక్ష్మాన్ని గుర్తించ



నప్పుడు, యోగి దేవనాధుడిలాగా తొందర పాటు తో సందర్భశు ద్ధి లేని నిర్ణయా నికి దారితీస్తుంది. ఇందు కు ఉదాహరణగా, ఆ యో గి కథ చెబు తాను, శ్రవు తెలియు కుండా, విను,'' అంటూ ఇలా చెప్పసాగాడు:

ఒకానొక సవు ద్ర తీరంలో సింగవరం అనే గ్రావు ం మాండేది. ఆ గ్రావూ నికి దావిూవు న్న అరణ్యంలో, దేవనాధుడనే యోగి ఆశ్రమం నిర్మించు కుని, అవసర సవు యు ంలో ప్రజ లకు సాయు పడు తూ ండేవాడు . ఆయు నకు దివ్యశక్తులు న్నాయు నేది చాలావు ంది విశ్వాసం.

సింగవరం గ్రావు ం, ఆ చు ట్టు పక్కలా సకాలంలో వర్షాలు కురిసీ పంటలు బాగా పండేవి. క షికి తగిన ఫలితం లభించడం వల్ల, గ్రావు స్థు లంతా పచ్చగా వున్నారు . ఆ గ్రావూ నికి ఈవు ధ్యనే బాలయ్య అనే స్వార్థ పరు డు గ్రావూ ధికారి అయ్యా్యడు . ఆయు న ధనార్జన కోసం గ్రావు ంలో వు ద్యశాలలు , జూద గ హాలు ప్రారంభించాడు . అందు వల్ల గ్రావు ంలోని కుర్రకారు దు రలవాట్లకులోన య్యా ్యరు .

వు ద్యపానం, జూదం తవు గ్రావూ నికి తగ వని కొందరు గ్రావు స్థు లు బాలయ్య ను హెచ్చ రించారు . కానీ బాలయ్య వారితో, ''కాలం వూ రు తోంది. దాంతోపాటే వు నవ్వూ వూ రాలి. గ్రావు ంలో అధిక సంఖ్యాకులు కోరినదే నేను చేస్తున్నాను,'' అని చెప్పి వారిని పంపేశాడు.

బాలయ్య పద్ధతు లు నచ్చనివారిలో రంగన్న అనే రైతు కూడావున్నాడు. ఆయన భార్య వూ లతి. వారికి సు బ్బన్న, ఎల్లన్న అని ఇద్దరు కొడు కులు . పెద్దవాడు సు బ్బన్న బు ద్ధి వు ంతు డు . గ్రావు ంలోని బు ద్ధివు ంతు లైన కుర్రవాళ్ళందరూ అతడితోస్నేహం చేసు వారు . రెండోవాడు ఎల్లన్న అల్లరివాడు . గ్రావు ం లోని అల్లరి కుర్రవాళ్ళందరికీ అతడే నాయు కుడు .

తల్లిదండ్రు లు ఎల్లన్న గు రించి బాధ పడితే, ''తవు ్ముడింకా చిన్నవాడు . వాడి బాగో గు లు నేను చూ సు కుంటాను . వీ రు బెంగ పెట్టు కోకండి,'' అన్నాడు సు బ్బన్న వారితో.

తల్లి దీనికితృప్తిపడక, ''మొక్కై వంగనిది మానై వంగదు . తవు ్ముణ్ణి వు నం ఇప్పుడే అదు పుచేయూ లి. కాని ఊళ్లోని జూదగ హాలు , వు ద్యశాలలు వూ తబడితే తప్ప వాడు బాగు పడడు ,'' అని హెచ్చరించింది.

సు బ్బన్న తనస్నేహి తు లందరినీ కూడ గట్టు కుని గ్రావు ంలోహరికథలు , నాటకాలు

ఏర్పాటు చేసి, మద్యపానం వల్ల ఆరోగ్యం ఎలా దెబ్బతింటుందో, జూదం వల్ల నష్టాలేమిటో పురాణ కథల రూపంలో ప్రచారం చేశాడు.


అన్న సుబ్బన్న చేస్తున్న ఈ మంచి పనులు ఎల్లన్నకు కోపం తెప్పించినై. వాడు తన స్నేహితులతో ఏం చేయాలా అని చర్చించాడు. వాళ్ళు, "నీ అన్న మంచివాడన్న పేరు తెచ్చుకుంటున్నాడు. ఇక మనకు ఈ విషయంలో గ్రామాధికారి బాలయ్యగారే సాయపడాలి," అన్నారు.

బాలయ్య కూడా సుబ్బన్న ప్రచారాన్ని ఎలా ఆపాలా అని చూస్తున్నాడు. ఎల్లన్నా వాడి స్నేహితులూ తన ఇంటికి రాగానే అయన, "వజ్రాన్ని వజ్రంతోనే కోయాలి; ముల్లును ముల్లుతోనే తీయాలి. మనం సుబ్బన్న మంచితనాన్నే ఉపయోగించుకుని, గ్రామమంతా వాణ్ణి అసహ్యించుకునేలాంటి తప్పు వాడిచేత చేయించాలి," అంటూ ఓ పథకం చెప్పాడు.

ఆ ప్రకారం ఎల్లన్న స్నేహితుడొకడు సాధు మహేషంలో సుబ్బన్నను కలిసి, "నీ తమ్ముడు ఎల్లన్న అంటే మీ కుటుంబీకులందరికీ ఎంతో మమకారాలున్నాయని విన్నాను. వాడు బుద్ధిమంతుడు కావాలంటే అందుకో పెద్ద సాహసం చేయాలి. చేస్తావా?" అన్నాడు.


సుబ్బన్న వెంటనే సరేనన్నాడు.

"ఐతే, ఈ అర్ధరాత్రి ఒంటరిగా రామాలయానికి వెళ్ళు. గర్భగుడిలో శ్రీరాముడి విగ్రహానికున్న కిరీటాన్ని తీసుకుని ఇంటికి



తెచ్చి, నిద్రపోతున్న నీ తమ్ముడి తల మీద కాసేపుంచు. తిరిగి కిరీటాన్ని స్వామి శిరస్సున చేర్చు. అలా చేస్తే నీ తమ్ముడు పితృవాక్య పరిపాలనలో శ్రీరాముణ్ణి మించినవాడౌతాడు. కానీ ఇదంతా రహస్యంగా జరగాలి. మధ్యలో పట్టుబడితే-ఎవరేమడిగినా, అంతా నా కర్మ అని ఊరుకోవాలి. ఇంకేమైనా చెప్పావో, ఈ గ్రామానికే అరిష్టం జరుగుతుంది," అన్నాడు దొంగసాధు గంభీరంగా.

దొంగసాధు మాటలు నమ్మిన సుబ్బన్న అర్ధరాత్రి రామాలయానికి వెళ్ళాడు. బాలయ్య చేసిన ఏర్పాటు ప్రకారం గర్భగుడి తలుపులకు తాళాలు లేకపోతే, దేవుడు తనకు సాయపడుతున్నాడనుకున్నాడు, సుబ్బన్న. అతడు విగ్రహానికి నమస్కారం చేసి కిరీటాన్ని తీశాడు. అసరికి గుడి బయట



కామిశ్న ఎల్లన్నాస్నుహితు లతో, గ్రావూ ధికారి బాలయ్య కూడా మన్నాడు. పి బ్బన్న వాళ్ళకు కిరీటంతో దొరికిపోయా డు.

బాలయ్య, అతణ్ణి గు చ్చి గు చ్చి ప్రశ్నలు వేస్తూ, ''అంతా నా కర్మ!'' అని వ ర్ర కున్నాడు.

వు ర్నాడే రావూ లయ్యం ఆవరణలో గ్రావు స్థు లందరినీ సివూ వేశపిరిచి, వారి వు ందు పి బ్బన్నను దోషిగా నిలబెట్టిన బాలయ్య, దేవుడి కిరీటం దొంగిలించ ప్రయ త్నించిన వు హాపాపానికి పి బ్బన్నకు యూ భై కొరడా దెబ్బల శి విధించాడు.

ఇది విన్న పి బ్బన్న తల్లి వూ లతి వణికి పోతూ పరుగున కొడుకు దగ్గరకు వెళ్ళి, ''నాయ నా! న వ్వూ వు ంచివాడివి. దేవుడి కిరీటం తీస్తూ అంధు కేదో కారణంమూటు ంది. నువ్వు కొరడా దెబ్బలు తినడం నేను చూడ లేను. ఎంధు కు చేశావో చెప్పు,'' అన్నది దు ఃఖాన్ని ఆపిఉకుంటూ.

దీనికి పి బ్బన్న చలించక, ''అవ్మా! నన్ను నమ్ము. దేవుడి కిరీటం ఎందుకు తీశానో చెబితే గ్రావూ నికి అరిష్టం!'' అన్నాడు.

ఈ వూ టలకు బాలయ్య అవహా ళనగా నవ్వి, ''వీడు ఇంకా వూ య వూ టలతో వు నన్ను నవ్మించాలని చూ స్తున్నాడు. వీడు వు ంచి తనం వు సు గు వేసు కున్న దు ష్టుడు. వీడికి వెంటనే శిక్ష అమలు చేయక తప్పదు,'' అంటూ, ఒక బలిష్టుడైన పస్తాదుకు కొరడా అందించాడు.

వూ లతి, పి బ్బన్నకు అడ్డంగా నిలబడి, ''ఏ గ్రావూ నికి అరిష్టవు ని, నా కొడు కు కొరడా దెబ్బలకు సిద్ధపడ్డాడో, ఆ గ్రామమే వాణ్ణి శిక్షి స్తున్నది. అలాంటి గ్రావూ నికి అరిష్టం తప్పదు, ఇది నా శాపం!'' అన్నది భూ వు ని కాళ్ళతో గట్టిగా తాటిస్తూ.

ఆ వు రు ణం అక్కడ భూ వు కంపిం చింది. ఊళ్ళోని ఇళ్ళన్నీ కూలిపోయా యి. ఆ వెంటనే దాపులనున్న సముద్రం పొంగి గ్రావూ న్ని వు ంచేసింది.

కొంతసు పిటికి ఉపద్రవం శాంతించాక బ్రతికి బట్టకట్టిన వాళ్ళందరూ ఒకచోట కలు సు కున్నారు. వారిలో పి బ్బన్న తండ్రి రంగన్న కుటు ంబవూ మూది.

''నేలంతా ఉప్పు తేరిపోయి ంది. కొన్నేళ్ళ దాకా ఇక్కడి భూ వు లు సాగు కు ఏవూ త్రం పనికిరావు. మంచివాడైన సుబ్బన్న విష య ంలో వు నం చేసిన తప్పుకు, అందరం వూ క ఉవు మ్మడిగా సివు ద్రంలో వు నిగి


చావడం తప్పి మరొక దారిలేదు," అన్నాడో గ్రామస్థుడు దిగులుగా. అప్పుడు మాలతి, "ఈ ఉపద్రవంలో ఎందరో చనిపోతే మనం బ్రతికాం. దివ్యారామంలోని యోగి దేవనాథుడి దగ్గరకు వెళదాం. ఆయనే మనకు తరుణోపాయం చెప్పగలడు," అన్నది.

ఇందుకు అందరూ అంగీకరించారు. తన దగ్గరకు వచ్చిన గ్రామస్థుల గోడు విని యోగి దేవనాథుడు, "మీ గ్రామాన్ని మళ్ళీ నివాసయోగ్యం చేయడానికి అవసరమైన దివ్యశక్తులు, నా దగ్గరమన్నాయి. ఐతే అవి పొందడానికి కొన్ని అర్హతలు కావాలి. ఇంతవరకూ ఒక్క చెడ్డపనికూడా చేయని ఉత్తముడికే అవి దక్కుతాయి. అలాంటి వాడు మీలో సుబ్బన్న ఒక్కడే. అతడే మీ గ్రామాన్ని తిరిగి సుభిక్షం చేయగలడు," అన్నాడు.

ఇది వింటూనే సుబ్బన్న తమ్ముడు ఎల్లన్న ఆవేశంతో ముందుకు వచ్చి, "యోగివర్యా! నా అన్న మా గ్రామ ఆలయంలో స్వామి కిరీటం దొంగిలించడానికి ప్రయత్నించాడు. అది ఏదో స్వార్థప్రయోజనం ఆశించి చేసిన దొంగతనమే కదా? ఆ సంగతి తెలిసి మీరు అతడి అర్హతను నిర్ణయించారా?" అని అడిగాడు.

దేవనాథుడు ఎల్లన్న వంక చూసి, "అన్నీ నాకు తెలుసు. దివ్యశక్తులు పొందడానికి కావలసిన అన్ని అర్హతలూ సుబ్బన్నకు ఉన్నాయి," అని చెప్పి, సుబ్బన్నను ఆప్యాయంగా దగ్గరికి పిలిచి, తన ఆధీనంలో మన్న దివ్యశక్తులను అతనికి ప్రసాదించాడు.

బేతాళుడు ఈ కథ చెప్పి, "రాజా, దివ్యశక్తులు పొందేవాళ్ళ అర్హతను నిర్ణయించే



విషయంలో, యోగి దేవనాథుడు పొరబడి నట్టు కనబడు తు న్నది కదా? తన తమ్ముణ్ణి సన్మార్గంలో పెట్టేందు కు, సు బ్బన్న గు డిలోని దేవతా కిరీటాన్ని తన ఇంటికి తీసు కు వెళ్ళేందుకు ప్రయత్నించడం స్వార్థం, దుస్సా హసం, అపచారం తప్పి ఉత్తము డి ల ˊణం ఎలా అవుతు ంది? ఒక మ ంచి పనిని సాధించ డానికి చెడ్డమార్గాన్ని ఎన్నుకోవడం సబబేనా? ఇవన్నీ తెలిసిన యోగి అతనికే దివ్యశక్తులు ప్రసాదించడంలో, ఆయన పక్షపాతవైఖరి కనబడు తు న్నది కదా? ఈ సందేహాలకు సమా ధాను తెలిసి కూడా చెప్పక పోయా వో నీ తల పగిలిపోతు ంది,'' అన్నాడు.

దానికి వి క్రమా ర్కు డు, ' 'సు బ్బన్న తమ్ముడు ఎల్లన్నను, గ్రామా ధికారి బాలయ్య తనస్వార్థానికి ఉపయోగించు కుంటు న్నాడు. ఎల్లన్నను సన్మార్గంలో పెట్టగలిగితే, అతడి సహచరు లైన దు ష్టస్వభావులందరి ఆటా కట్టించినట్టవుతు ంది. అందు వల్ల, త న తమ్ము ణ్ణి మ ంచి మా ర్గంలో పెట్టాలని సు బ్బన్న చేసిన ప్రయ త్నంలో స్వార్థానికి మ ంచిన పరార్థచింతన ఉన్నది. కనక అది ఉత్తమ కార్యమే అవుతు ంది. అతడు కిరీ టాన్ని దొంగిలించలేదు. దాన్ని తన తమ్ముడి తలపైపెట్టి, మ ళ్ళీ య థాస్థానంలో చేర్చాలనే ఉద్దేశంతోనే ఆలయ ంలో ప్రవేశించి, గ్రామా ధి కారి కుట్రకు బందీ అయ్యా డు. పైగా, నిజం చెబితే తన గ్రామానికి అరిష్టం అని నమ్మి, ఆ రహస్యం దాచి, తను దోషి కాకపోయ్యి నప్పటికీ శిˊ అను భవించడానికి కూడా సిద్ధ పడ్డాడు. అ ది అతడి నిస్వార్థ గు ణాన్నీ, త్యాగాన్నీ తెలియ జేస్తు న్నది. మ ంచి చెడ్డ లను నిర్ణయి ంచేది మ నసు లోని ఉద్దేశమే తప్పి, చేసు పని మా త్రమే కాదు. అందు వల్ల సుబ్బన్న చర్యలో దైవ అపచారం అంటూ ఏదీ లేదు. వీటన్నిటినీ గ్ర హించడంవల్లే యోగి దేవ నాథు డు తన అధీనంలో ఉన్న దివ్యశక్తులను సు బ్బన్నకు ప్రసాదించాడు. ఇందు లో పొర బాటు గాని, పక్షపాతవైఖరి గాని ఏమా త్రం లేదు,'' అన్నాడు.


రాజుకు ఈ విధంగా మౌనభంగం కలగ గానే, బేతాళుడు శవంతో సహా మాయమై, తిరిగి చెట్టెక్కాడు. – (కల్పితం)

[ఆధారం : ''వసు ంధర'' రచన]





మొగలుల నాటి 'చిట్టి' చిత్రాలు



మన దేశానికి చిట్టి చిత్రాల చిత్రకళను తీసుకు వచ్చిన వారు మొగలు పాలకులు.

షేర్షా సూరి చేతుల్లో పరాజయం పాలైన హుమాయూన చక్రవర్తి పర్షియా (ఈనాటి ఇరాన)కు పారిపోయాడు. ఒక ఏడాది తిరిగేకల్లా తిరిగి వచ్చాడు. అలా వచ్చినప్పుడు అబ్దుస్ సమద్, ముల్లా దోస్త్ ముహమ్మద్ అనే ఇద్దరు ఇరాన చిత్రకారులను వెంటబెట్టుకుని వచ్చాడు.

వాళ్ళు పసివాడైన యువరాజు అక్బర్‌కు పాఠాలు బోధించడంతో పాటు, స్థానికులైన ముస్లిం, హిందూ కళాకారులకు చిట్టి చిత్రాలు గీయడంలోని మెళకువలను నేర్పి శిక్షణ నిచ్చారు. హంజానామా పర్షియన అనువాదంలో చిత్రాలు గీయడానికి అక్బర్ వాళ్ళ నైపుణ్యాన్ని వినియోగించుకున్నాడు. ఆ పని పూర్తికావడానికి పదిహేనేళ్ళు పట్టింది. పన్నెండు సంకలనాలలో దాదాపు వెయ్యి పుటలు చిత్రాలు కలిగివున్నాయి. ఆ తరవాత బాబర్ నామా, అక్బర్-నామా గ్రంథాలను కూడా చిట్టి చిత్రాలతో అలంకరించారు.

మొగలుల పతనంతో ఈ కళ కూడా ప్రజాబాహుళ్యం నుంచి మరుగున పడిపోయింది. అయినా, స్థానిక రాజస్థాన్, పహారీ చిత్రశైలులలో ఈ పద్ధతిని స్వీకరించి, అభివృద్ధి పరిచారు.



తప్పని శిక్ష

హేలాపురిని సోమచంద్రుడు పాలించే కాలంలో – దేవుడి విగ్రహం ముందు పూజలోగాని, ప్రార్థనలోగాని ఉన్న ఎవరినీ బంధించకూడదన్న శాసనం అమలులో ఉండేది. నేరస్థుడని తెలిసినా, పూజ ముగించుకుని ఇవతలికి వచ్చిన తరవాతే రక్షకభటులు వాణ్ణి పట్టి బంధించేవారు.

ఈ శాసనాన్ని అడ్డం పెట్టుకుని పలువురు నేరస్థులు శిక్షనుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించేవారు. నేరానికి పాల్పడిన తమను అరెస్టు చేయడానికి రక్షకభటులు వస్తున్నారని తెలియగానే, పూజగదిలోకిగాని, గుడిలోకిగాని వెళ్ళి విగ్రహం ముందు చేతులు జోడించి నిలబడేవారు. పూజలు ప్రారంభించేవారు. రక్షకభటులు వేచి చూసీ చూసీ, విసుగు చెంది తరవాత వద్దామని వెళ్ళిపోయేంత వరకు ఈ పూజలు కొనసాగేవి. భటులు వెళ్ళిపోయాక, వెలుపలికివచ్చి, వాళ్ళ కంటబడకుండా తప్పించుకుని పారిపోయేవాళ్ళు.

రాజు సోమచంద్రుడి వద్ద కొత్తగా సలహాదారుగా చేరిన చంద్రహాసుడు ఒకనాడు ఈ శాసనంలోని లొసుగును రాజుగారి దృష్టికి తీసుకువచ్చి, "దేవాలయాలు పరమ పవిత్రమైనవి. మానవ జీవితం ఒడిదుడుకులు లేకుండా ప్రశాంతంగా ముందుకు సాగడానికి దైవభక్తి, పాపభీతి చాలా వరకు ఉపయోగపడతాయి. అయితే, విగ్రహం సమక్షంలో నేరస్థులను సైతం బంధించకూడదన్న మీ తాత తన శాసనం ద్వారా నేరస్థులు రక్షకభటుల కళ్ళుకప్పి తప్పించుకుంటున్నారు. రోజురోజుకూ నేరాలు పెరిగిపోతున్నాయి. ప్రభువులు దీనిని గురించి ఆలోచించి, న్యాయాధికారులను సంప్రదించి తగు నిర్ణయం తీసుకోవడం మంచిది కదా!" అన్నాడు.

అంతా శ్రద్ధగా విన్న రాజు తలపంకిస్తూ, "ఈ శాసనం మన రాజ్యంలో మా తాత తండ్రుల నుంచి వస్తున్నది. దీనిని ఇప్పుడు హఠాత్తుగా మార్చడం భావ్యం కాదు. నేరాలు పెరగ

కోనే నాగ వెంకట ఆంజనేయులు

కుండా ఉండడానికి మరేదైనా మార్గం ఆలో చిద్దాం,'' అన్నాడు.

చంద్రహాసుడు అప్పటికి వక్షనంగా ఊరు కున్నప్పటికీ దానిని గురించి తీవ్రంగా ఆలో చించసాగాడు.

ఇలా ఉండగా ఒకనాడు సుగంధపురిలో పెళ్ళికుమార్తె బంగారు నగలను దొంగిలిం చుకుని పారిపోతూన్న దొంగను పట్టుకోవ డానికి రక్షకభటులు వాడివెంటబడ్డారు. అయితే, ఆ దొంగ వారికి దొరకకుండా ఊరి పొలిమేరను చేరుకున్నాడు. రక్షకభటులు వదలకుండా తరుముసాగారు. అటవీ ప్రాంతంలో పరిగెత్తుతూన్న దొంగకు ఒక చోట నాలుగు గుంజలు పాతి, పైన తాటాకులు కప్పిబడి మన్ను పాకలో పసుపు పై, కుంకుమ పూసిన తెల్ల బండరాళ్ళు కనిపించింది. దొంగ పరమా నందంతో పాకలోకి జొరబడి పసుపు కుంకు మలు పూసిన తెల్లబండరాళ్ళు ముందు చేతులెత్తి మొక్కుతూ నిలబడ్డాడు.

వాడి వెనకనే అక్కడికి చేరుకున్న రక్షక భటులు వాణ్ణి చూసి, ''అరరే, దేముడి విగ్రహం ముందు చేరాడే! బంధించలేక పోయామే!'' అంటూ ఆశాభంగానికి గురై చేసేది లేక అలాగే నిలబడిపోయారు. దొంగ కళ్ళు మూసుకుని విగ్రహం ముందు కూర్చుని మరింత భక్తి నటించసాగాడు. అయితే, కొంతసేపటికి రక్షకభటులు తనను చుట్టు ముట్టి, సంకెళ్ళు తగిలిస్తున్నారని గ్రహించి, దొంగ అమిత ఆగ్రహంతో కళ్ళు తెరిచి, ''ఏమిటీ! దేముడి ఎదుటే బంధిస్తున్నారా?'' అనబోయి నోట మాట రాక అలాగే ఉండి పోయాడు. కారణం– అప్పటికే రక్షకభటులు వాడి ఎదుట వరుస పసుపు కుంకుమలు పూసిన బండరాతిని అవతలికితొలగించారు.

దొంగ కారాగారు పాలయ్యాడు.

మరునాడు న్యాయాధికారి ద్వారా ఈ సంగతి గురించి విన్న రాజావారు చంద్రుడు, మాతన సిలహాదారు చంద్రహాసుడి సూచన లోని సత్యాన్ని గ్రహించి, పూజాది కార్యక్రమా లలో ఉన్న నేరస్థులను బంధించకూడదన్న పాతశాసనాన్ని రద్దు చేశాడు.

అప్పటి నుంచి నేరస్థులు అంత సులభంగా తప్పించుకోలేకపోయారు. క్రమేణా రాజ్యంలో నేరాలు తగ్గిపోయాయి.



పెన్సిళ్లపై నగిషీపనులు!



శిలలపై శిల్పాలు చెక్కడం; కొయ్యల మీద, లోహాల మీద నగిషీ పనులు చేయడం సర్వసాధారణమైన విషయం. బెంగుళూరుకు చెందిన సి. మల్లికార్జున రెడ్డి అనే విద్యార్థి సుద్దముక్కల మీద అంటే తరగతిలో లభించే చాక్‌పీసుల మీద చిత్రాలు చిత్రించడానికి ప్రయత్నించాడు. చిత్రాలు బాగా రావడంతో, వాటిని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారికి పంపాడు. కాని, అవి అంగీకరించబడలేదు. అయినా మల్లికార్జున తన ప్రయత్నం మానుకోలేదు. మిత్రుల ప్రోత్సాహంతో పెన్సిల్ చెక్కుకునే ముల్లుల మీద నగిషీ పనులు చేయడం ప్రారంభించాడు. ఇటీవల గిన్నిస్ ప్రతినిధుల సమక్షంలో వేలెడంత పెన్సిల్ ముల్లు మీద 25 వలయాల అందమైన హారాన్ని చెక్కాడు. 1993లో అమెరికాకు చెందిన బాబ్ షా 17 వలయాలతో సృష్టించిన రికార్డును మల్లికార్జున అధిగమించాడు. కర్ణాటక రాష్ట్రం కోలారు జిల్లా తొప్పనహళ్లికి చెందిన సి. మల్లికార్జున రెడ్డి బెంగుళూరులో బి.ఎస్.సి., చదువుతున్నాడు.


చలిపులి బారి నుంచి...



భారత సరిహద్దులోని సియాచిన వద్ద దాదాపు 2,000 మంది సైనికులు కాపలా కాస్తున్నారు. అక్కడ శీతాకాలంలో మైనస్ 55-60 డిగ్రీల సెల్సియస్ ఉంటుంది. అక్కడి సైనికులది ప్రతిక్షణం జీవన్మరణ పోరాటం. అందుకే ఎముకలు కొరికే చలిపులి బారి నుంచి తమను కాపాడుకోవడానికి ఒక్కొక్క సైనికుడికి రెండు లక్షలకు పైగా ఖరీదు చేసే ప్రత్యేకమైన ఉడుపులు ఇస్తారు. యూనిఫారంలో వాళ్ళు ధరించే కోఫ్లాక్ బూట్లు ఆస్ట్రేలియా నుంచి తెప్పిస్తున్నారు. వాటి ధర జత రూ. 7,200; స్విట్జర్లాండ్ సాక్స్ రూ. 1,100; ఇటలీ గ్లోవ్స్ రూ. 2,100; స్విట్జర్లాండ్ జాకెట్స్ రూ. 18,000; స్విట్జర్లాండ్ ప్యాంట్లు రూ. 8,800; ఫిన్లాండ్ నుంచి తెప్పించే చొక్కాలు రూ. 3,400; కెనడా నుంచి తెప్పించే టోపీల ధర ఒక్కొక్కటి రూ. 1,000.

విదేశ పూర్వగాథలు
(ఇరాన్ కథ)

గుర్రం సకిలింపు తెచ్చిన రాజ్య సింహాసనం!



ప్రస్తుతం ఇరాన్‌గా పిలువబడుతూన్న పర్షియాలో మూడువేల సంవత్సరాలకు పూర్వమే గొప్ప నాగరికత వెలిసింది. ఒక సందర్భంలో సుసంపన్నమైన రాజ్య సింహాసనాన్ని స్మెర్డిస్ అనే కపటవర్తనుడు కుట్రచేసి ఆక్రమించాడు. వాడి పాలన ప్రజలకు శాంతి సుఖాలు సమకూర్చలేకపోయింది.

స్మెర్డిస్ ప్రజలకు ఎలాంటి మేలూ చేయకపోయినప్పటికీ తన పదవిని రక్షించుకోవడానికి చాలా జాగ్రత్తపడ్డాడు. వాడి చుట్టూ ఎప్పుడూ నమ్మకస్థులైన అంగరక్షకులు ఉండేవారు. గూఢచారులను ఏర్పాటు చేశాడు. వాడికి వ్యతిరేకంగా ఎవరైనా పెదవివిప్పారని తెలిస్తే చాలు. అప్పటికప్పుడే వారిని ఏరి పారేసేవాడు!

ఎక్కువమంది మంత్రులూ, రాజోద్యోగులూ భయస్థులు గనక, రాజుకు వ్యతిరేకంగా నోరు విప్పలేకపోయారు. అయినా కాలం ఒకేలాగ సాగదు కదా! ఉన్నత కుటుంబాలకు చెందిన ఆరుగురు యువకులు దుష్టపాలకుడి పాలనకు చరమగీతం పాడాలని పకడ్బందీగా ఒక పథకాన్ని రూపొందించారు. తమ పథకం విజయవంతంగా ముగిశాక, తరవాతి పాలకుడు ఎవరు అన్న ప్రశ్న ఉత్పన్నమయింది. ఆ ఆరుగురు యువకులూ తెలివితేటల్లో గాని, శక్తిసామర్థ్యాల్లోగాని ఒకరికొకరు తీసిపోయినవారు కారు. ఆరుగురికీ రాజు కావాలన్న కోరిక ఉంది. అయినా ఆరుగురూ ఒక్కసారిగా ఆ పదవిని చేపట్టలేరు కదా? అయినా, పదవీ కాంక్షను మించిన స్నేహం వాళ్ళ మధ్య ఉందిగనక రాజపదవికోసం పోట్లాడుకునే పరిస్థితిలేదు.

"మిత్రులారా, మనలో ఒక్కరికే రాజు అయ్యే అవకాశం ఉంది. మిగిలిన ఐదుగురం రాజుకు సలహాదారులుగా ఉందాం. ప్రజలకు సంబంధించిన విషయాలలో మంచి చెడ్డలను చర్చించి తగు నిర్ణయాలు తీసుకుందాం. ఇప్పుడు మనలో రాజు ఎవరన్నది తీర్మానించడానికి మన మధ్య ఎలాంటి తేడాలూ లేకుండా అది నిర్హేతుకంగానే జరగాలి. అది ఒక అసాధారణ పద్ధతిలోనే జరగాలి," అన్నాడు ఒక మిత్రుడు.

"ఏమిటా అసాధారణ పద్ధతి?" అని అడిగాడు రెండవ మిత్రుడు.

“మీరే ఏదైనా ఒక పద్ధతిని సూచించండి,” అన్నాడు మొదటి మిత్రుడు.

ఆరుగురూ కొంతసేపు తీవ్రంగా ఆలోచించారు. ఆ తరవాత ఒక మిత్రుడు, “ఎంపిక ఎటొచ్చీ నిబంధనారహితంగానే జరగాలి. అందువల్ల ఇలా చేద్దాం. రేపు తెల్లవారగానే, మనం ఆరుగురం తటాకం పక్కన ఉన్న పచ్చిక మైదానం వద్దకు మన గుర్రాలపై వెళదాం. ఎవరి గుర్రం ముందు సకిలిస్తే, వారే సింహాసనానికి అర్హులవుతారు. ఏమంటారు?” అన్నాడు.


“చాలా బావుంది. అలాగే చేద్దాం,” అన్నారు తక్కిన మిత్రులు.

మరు రోజు అరుణోదయం అవుతూండగా ఆరుగురు మిత్రులూ, నిర్ణీత ప్రదేశంలో కలుసుకుని గుర్రాల మీద తటాకం సమీపంలో ఉన్న పచ్చిక మైదానంకేసి బయలుదేరారు. తటాకాన్ని సమీపిస్తూండగానే ఒక గుర్రం గట్టిగా సకిలించింది. దానిని అధిరోహించిన యువకుడు డేరియస్. మిగిలిన ఐదుగురు మిత్రులూ డేరియస్‌ను అభినందించారు.

ఆ తరవాత రూపొందించుకున్న పథకం ప్రకారం స్మెర్డిస్‌ను పదవీచ్యుతుణ్ణి చేశారు. డేరియస్ సింహాసనాన్ని అధిష్ఠించాడు.

డేరియస్ ఎక్కిన గుర్రం మొట్టమొదట సకిలించడం వెనకవున్న రహస్యం ఎవరికీ తెలియదు. అసలు జరిగిందేమంటే – ఆరుగురు మిత్రులు భవిష్యత్తు రాజును నిర్ణయించడం గురించి చర్చించుకోవడం, డేరియస్ సేవకుడి చెవిన పడింది. వాడు ఆరోజు సాయంకాలమే డేరియస్ గుర్రాన్ని తటాకం దగ్గరికి తోలుకుపోయి దానికి తృప్తిగా మేత పెట్టాడు. మరునాటి ఉదయం ఆ గుర్రం తటాకం దగ్గరికి వచ్చీ రాగానే, వెనకటి సాయంకాలం లభించిన సంతుష్టికరమైన మేతను తలుచుకుని ఆనందంతో సకిలించింది!

ఈ ఉదంతం కారణంగానే ‘గుర్రం రాజ్యాన్ని జయిస్తుంది,’ అన్న సామెత ఏర్పడింది. నిజానికి ఒక సేవకుడు తన యజమానికి రాజ్యాన్ని సమకూర్చిన గాథ ఇది.



సంగతి తెలిశాక డేరియస్ తన సేవకుణ్ణి తగిన రీతిలో సత్కరించాడా లేదా అన్నది తెలియదు. అయితే, క్రీ.పూ. 521లో పర్షియా సింహాసనాన్ని అధిష్ఠించిన డేరియస్ ఎన్నో ఘనకార్యాలు చేసి చరిత్రప్రసిద్ధి పొందాడు. ప్రాచీన ఇరాన్ రాజధాని పెర్సిపొలిస్ నగరాన్ని నిర్మించాడు. “దేవుడు ప్రపంచం సంక్షోభంతో తల్లడిల్లాలని ఆశించలేదు. తన బిడ్డలు శాంతి సౌఖ్యాలతో, సంపదలతో మంచి పాలనతో వర్ధిల్లాలనే కోరుకున్నాడు!” అని డేరియస్ తన శిలాశాసనాలలో ఉద్ఘాటించాడు. –(ఎం.డి)

THE ADVENTURES OF

G-man

ఆండ్రోమేనియా

చీకటి ప్రతిబింబాలు భాగం 1

సమర్పిస్తున్నది



POWER SUPPLY

Visit: www.parleproducts.com



టెర్రోలీన్ ప్రచండ సైన్యంలోని దుష్ట ఆండ్రాయిడ్ల శక్తిని ఎదుర్కునేందుకు, మన హీరో తన సమ ఉజ్జీలైన ఇతర సమాంతర విశ్వాలలోని జీ-మ్యాన్‌ల సహాయాన్ని కోరతాడు. ఇప్పటికే ఒకతను అతని తోడున్నాడు. కానీ అతను మళ్ళీ సఫలీకృతుడౌతాడా?

భూమి అనబడే ఈ గ్రహంలోని
జీ-మ్యాన్‌ని సంప్రదించేందుకు
చేసిన ప్రయత్నాలన్నీ వమ్ము
అయ్యాయి.





జీ-మ్యాన్?!!

నిజానికి కాదు నేస్తం.
నన్ను యాంటీ-జీ అంటారు.
నా రాజ్యానికి చీకటి రాజుని.
అగ్నిని ఊపిరిపీల్చే టెర్రోలీన్‌ని
హతమార్చబోయేవాణ్ణి.

మరి నువ్వెవరివి?




నాకర్థం అయ్యే భాషలో మాట్లాడు. నేను నీతో యుద్ధం చెయ్యబోవడం లేదు
నేనే నువ్వు! నన్ను గుర్తు పట్టలేదా?
నేను.. నేను.. సూర్యరాజ్‌ని.. కాస్త తెలిసొస్తోందా?
సూర్యరాజ్?
ఆ బలహీనుడైన మూర్ఖుడా?
నేనతన్ని ఈ ప్రపంచంనుండి పంపించాను. అతను కాస్త బాగానే పోరాడాడు. హీరోలాంటి మనిషి.
కాకపోతే, బలవంతులే గెలుస్తారుగా. అంచేత అలా ..


అయితే, నువ్వే అతనంటావా? నేను నమ్మను.
నేను మాట్లాడచ్చా?

లేదు.
సూర్యరాజ్ నాలోని ఓ
భాగాన్ని తీసుకుపోయాడు.
నువ్వు రావడం నాలోని జ్ఞాపకాలకి
పుండులో కారం చల్లినట్లయింది.
ఇహ నువ్వు వెళ్లచ్చు..







అతనెక్కడికి వెళ్ళాడో?

అతను నన్ను జీ-ఫోర్స్ రెడ్* దగ్గర దెబ్బకొట్టాడు. అయినప్పటికీ నాకు స్పృహ తప్పలేదు

నాకిప్పటికున్న నెప్పి కన్నా అతనికున్న నెప్పి ఎక్కువలా అనిపించింది. నేనిప్పుడొక మనస్తత్వ శాస్త్రజ్ఞుడిలా అవాలేమో?

బహుశా అతనిలోని కుటిల బుద్ధులు అతని శక్తిని మందగించాయేమో

ఇది నా మంచికే కావచ్చు

*జీ-ఫోర్స్ రెడ్ అనేది శక్తిలో అత్యంత అధికస్థాయి. అది సామాన్య మానవుణ్ణి వారాలకొద్దీ పడగొట్టేస్తుంది.


మంచి
వార్తేమిటంటే టెర్రోలీన్
మరణించాడు

అంచేత, యాంటీ-జి అంత
చెడ్డవాడేం కాదన్నమాట.
తనలోని సూర్యరాజ్‌ని
ఎందుకని హతమార్చాడో..

అది అంత సులభం
కాదని ఒప్పుకుంటాను. రెండు
వ్యక్తిత్వాలుగల మాలాంటి
సూపర్ హీరోలకి కూడా

మరి అందుచేతనే
మనం సూపర్ హీరోలంకదా?
వికటమైన దుస్తులు ధరించి
రోడ్లలో తిరుగాడే దుష్టులంకాదు కదా?
కాకపోతే, యాంటీ-జి గురించి
నేనలా చెప్పలేను..







నన్ను క్షమించు యాంటీ-జీ,
ఇలా వచ్చినందుకు, కానీ,
నాకు సమయం లేదు.







ఒకవేళ యాంటీ-జీ టెర్రోలీన్‌ని చంపానని అంటే, అతని స్థానంలో ఉన్నవారెవరు? జీ-మ్యాన్ యాంటీ-జీ సహాయం పొందడంలో కృతార్థుడౌతాడా? వచ్చే సంచిక కోసం వేచి వుండండి.

నాకు రంగు వెయ్యండి కళకళగా, సరదాగా.



FIND THE HIDDEN WORDS

A	E	R	T	G	D	G	M	A	N	G	H	J	P
T	E	R	R	O	L	E	N	E	S	D	F	J	A
G	H	H	M	H	F	R	J	U	K	L	G	A	R
R	E	D	I	A	R	D	N	I	M	G	L	D	L
G	H	J	T	B	N	C	O	R	V	X	U	V	E
M	U	F	K	P	A	S	T	Q	P	T	G	U	G
M	A	N	T	C	M	N	L	R	D	G	G	H	J
A	F	J	U	A	O	N	E	U	R	A	A	L	U
C	V	V	J	G	H	K	E	I	K	L	U	Y	J
Q	W	O	G	R	F	Z	T	X	Z	D	C	B	M
B	R	O	E	H	T	S	T	T	H	O	M	A	S
Y	U	H	E	F	G	M	G	U	G	J	U	I	O
R	E	D	B	L	U	E	G	R	E	E	N	H	N
R	N	B	F	B	M	K	L	U	R	F	O	P	H
I	U	Y	G	D	D	T	G	H	W	S	D	R	J



1. Master of Darkness
2. G-Man's Power Supply
3. The Hero
4. G-Man's Companion
5. The machine that stole childrens mind
6. Terrolene's suit is made of this
7. Suryaraj's rank in the army
8. G-man's power beams
9. The Water Monstor
10. The school where the major teaches
11. What the major teaches at school
12. The villian who stole childrens minds





కి శక్తినిచ్చేది



Visit: www.parleproducts.com



JIG-ZAW Paste the page on cardboard and then cut the page along the lines shown. Your puzzle is now ready. Mix up the pieces and challenge your friends to put it together again





పాఠకులకు కథల పోటీ

ఉత్తమ రచనకు రూ. 250 బహుమతి

ఈ కింది కథను చదవండి:

కొలువుతీరి ఏదో ఆలోచనా నిమగ్నుడైన రాజు హఠాత్తుగా సభికుల కేసి తలతిప్పి, "ఈ భూమి మీద అత్యంత వేగంగా పరిగెత్తే ప్రాణి ఏది?" అని అడిగాడు.

"చిరుతపులి, ప్రభూ," అన్నాడు ఒక సభికుడు. "జింక, మహారాజా!" అన్నాడు ఇంకొకడు. మరొక సభికుడు లేచి, "ఒంటె ప్రభూ!" అన్నాడు. వేరొకడు, "సింహం," అంటే చివరి వరుసలోని ఒకడు, "కాదు కాదు, ఏనుగు!" అన్నాడు.

ఇలా సభికులు తమలో తాము పోటీపడి తలకొక సమాధానం చెప్పారు. ఆ సమాధానాలు విని, తక్కినవారు విరగబడి నవ్వారు.

ఆఖరికి ఆస్థాన విదూషకుడు లేచి నిలబడి, "ప్రభూ! ఈ భూప్రపంచంలో అత్యంత వేగంగా పరిగెత్తే ప్రాణి నేనే అనుకుంటాను," అన్నాడు.

ఆ మాటకు పిలు మత్రు సభికులు నవ్వు ఆపుకోలేకపోయారు. రాజు ఆగ్రహంతో, "అర్థరహితం! హాస్యమాడకు. నిజంగా తెలుసుకోవాలనే ఆ ప్రశ్న అడిగాను," అని గద్దించాడు.

"నేను హాస్యమాడ్డం లేదు ప్రభూ. నిజంగానే చెబుతున్నాను," అంటూ విదూషకుడు వివరణ ఇవ్వసాగాడు.

♦ విదూషకుడు ఇచ్చిన వివరణ ఏమిటో మీరు ఊహించగలరా?

♦ రాజు దానిని ఆమోదించాడా? విదూషకుడికి ఎలాంటి బహుమతి ఇచ్చాడు?

100-150 మాటలతో కథను ముగించి, చక్కని పేరు పెట్టి మాకు పంపండి. కవరు మీద 'కథల పోటీ'కి అని రాయండి. కింది కూపన్‌ను తప్పక జతచేయండి.

కథలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ: ఆగస్ట్ 30, 2005

పేరు ______________ వయసు ______ పుట్టిన తేదీ __________

పాఠశాల ______________________ తరగతి ______________

ఇంటి చిరునామా ________________________________

____

______________________________ పిన్‌కోడ్ ____________


తల్లి/తండ్రి సంతకం   విద్యార్థి/విద్యార్థిని సంతకం

చందమామ ఇండియా లిమిటెడ్
82, డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ, ఈకాట్టుతాంగల్, చెన్నయ్ - 600 097

మహారాష్ట్ర జానపద కథ

ముగ్గురు రాకుమారులు

రత్నగిరి రాజు రాజభూషణుడు ధర్మప్రభువుగా పేరుగాంచాడు. ఆయన పాలనలో ప్రజలు ఏ కొరతా లేకుండా సుఖశాంతులతో జీవించేవారు. ఆయనకు ముగ్గురు కుమారులు. ముగ్గురూ యుక్తవయస్కులయ్యారు. వారిలో ఒకరిని త్వరలో రాజ్యాభిషిక్తుణ్ణి చేయవలసి ఉంది. అందువల్ల రాజు వారిని ఒకనాడు చేరబిలిచి, "మీరు ముగ్గురూ దేశాటన చేసి ప్రజల స్థితిగతులను, ప్రత్యక్షంగా చూసి తెలుసుకోవాలి. రేపు తెల్లవారగానే ముగ్గురూ మూడు దిశలకేసి వెళ్ళి, సాయంకాలానికల్లా తిరిగివచ్చి మీరు చూసినదానిని గురించి నాకు చెప్పండి," అన్నాడు.



మరునాడు తెల్లవారగానే, ముగ్గురు రాకుమారులూ బయలుదేరారు. పెద్ద కుమారుడు రాజకీర్తి తూరుపు దిక్కుకేసి, రెండవ రాకుమారుడు రాజమూర్తి ఉత్తరం దిక్కుకేసి, మూడవ రాకుమారుడు రాజసింహుడు దక్షిణం దిక్కుకేసి పయనమయ్యారు. సూర్యాస్తమయం అయ్యేసరికి వెనుదిరిగి భవనం చేరుకోవాలని నిర్ణయించుకున్నారు.

రాజకీర్తి చాలా దూరం నడిచి ఒక అడవిని చేరుకున్నాడు. ఒక కొలను గట్టున పచ్చిక మేస్తున్న మూడు చక్కని గుర్రాలు ఆయన దృష్టిని ఆకర్షించాయి. దాపులనే వున్న పొడవైన చెట్టు కింద ఆశీనుడైన ఒక యోగి ఆ గుర్రాల కేసి తదేకంగా చూస్తున్నాడు.

రాకుమారుడు యోగిని సమీపించి సాష్టాంగ నమస్కారం చేశాడు. యోగి మందహాసం చేస్తూ, "నువ్వు ఎవరివి నాయనా? ఈ అడవిలోకి ఎందుకు వచ్చావు?" అని అడిగాడు.

రాజకీర్తి తాను ఎవరైనదీ చెప్పి, తాను వెళుతూన్న కార్యం గురించి వివరించి, "మహాత్మా!

తవు ర అవు వు తించినట్టయి తే, వీ ర్ ౹రాలలో ఒకదాని మీద వెళ్ళి, మరిన్ని ప్రదేశాలనూ, వు రింత ఎక్కువ వు ంది నీ చూ సీ వస్తాను ,'' అన్నాడు .

''అలాగే, నీకు కావలసీన ర ౹రాన్ని తీసు కు వెళ్ళు. అయి తే, సూ ర్యాస్తవు యు ం అయ్యే లోగా గు ౹రాన్ని తెచ్చి నాకు అప్పగించాలి. నువ్వు చూ సీన విశేషాలను గు రించి తెలియు జేయా లి,'' అన్నాడు యోగి.



రాజకీర్తి ఒక గు ౹రాన్ని అధిరోహించి అక్కడి నుంచి బయలుదేరాడు . చాలా దూ రం ప్రయా ణం చేశాక ఆయు నకు ఒక తోట కని పించింది. తోటవూ లి కోసం చు ట్టుపక్కల కలయు చూ శాడు . తోటవూ లి కనిపించలేదు గాని, తోట చుట్టూ బలమైన కంచె వేసి ఉండడం చూ సీ ఆయు న ఆశ్చర్యపోయా డు . అంతకన్నా ఆశ్చర్యకరమైన విషయం మరొకటి జరిగింది. ఆయన చూస్తూండగానే కంచె కోసం కట్టిన దృఢమైన పుల్లలు ఉన్నట్టుండి కొడవళ్ళుగా వూ రి తోటలోని పళ్ళనూ , కాయు గూ రలనూ తెగనరకడం ప్రారంభించాయి . యు వరాజు రాజకీర్తి తన కళ్ళను తనే నవ్ముేక అవు తాశ్చ ర్యంతో వెనుదిరిగాడు.

అరణ్యానికి చేరుకుని యోగికి గుర్రాన్ని అప్పగించబోయాడు. అప్పుడు యోగి, ''దాచు కోలేని ఆశ్చర్యంతో సితవు తవు మవు న్నట్టు న్నావూ.ఏవు టి విశేషం?'' అని అడిగాడు .

రాజకీర్తి తను చూ సీన వి చిత్రమైన తోట గురించి వివరించాడు. అంతా విన్న యోగి, ''ఆ దృశ్యం ద్వారా నువ్వు గ్రహించిందేవు టి?'' అని అడిగాడు . ''అంతా విచిత్రంగా మంది. ఎందుకలా జరిగిందో చెప్పలేకపోతున్నాను వు హాత్మా,'' అన్నాడు రాజకీర్తి.

''ఇలాంటి సామాన్యమైన విషయా లను కూడా అర్థం చేసు కోలేనివాడివి, రేపురాజ్య పాలన ఎలా చేయగలవు? రాజ్యం, మూర్ఖుడైన రాజును భరించలేదు . నిన్నిప్పుడే రాతిస్తం భంగా మార్చేస్తున్నాను,'' అని యోగి రాజకీర్తిని శపించాడు .

రాత్రి చాలా పొద్దుపోయి నా రాజకీర్తి తిరిగి రాకపోవడంతో రాజభవనం చేరు కున్న ఆయు న తవ్ముుల్లూ , తండ్రీ ఆందోళన చెందారు. వు రు నాడు తెల్లవారగానే, రెండవ కుమారుడు రాజ మూర్తి, అన్నను వెతుక్కుంటూ వెళ్ళాలని నిర్ణ యు ంచారు .

తెల్లవారగానే రాజమూర్తి, తన అన్న వెళ్ళిన మార్గంలో వెళ్ళి అడవిని చేరుకున్నాడు. కొలను



గట్టున మేస్తున్న గుర్రాలను చూశాడు. యోగికి నమస్కరించి, "ఇలాంటి చక్కటి గుర్రాలను ఇంతకుముందెన్నడూ చూడలేదు. ఒక గుర్రాన్ని ఇస్తారా?" అని అడిగాడు.

"నిరభ్యంతరంగా తీసుకువెళ్ళు. అయితే సూర్యాస్తమయంలోపల తిరిగి వచ్చి గుర్రాన్ని అప్పగించి, నీ అనుభవాలను చెప్పాలి," అన్నాడు యోగి మందహాసం చేస్తూ.

గుర్రాన్ని అధిరోహించే ఉత్సాహంలో రాజమూర్తి పక్కనే శిలగా మారిన తన అన్న ముఖం కేసి కూడా చూడలేదు. ఇరువైపులా అన్న కేసి పరిశీలనగా చూస్తూ ఆయన చాలా దూరం ముందుకు వెళ్ళాడు. ఎంత దూరం వెళ్ళినా అన్న జాడ కనిపించలేదు. కాని, ఏమీమాపు ద కట్టెల మోపు మోస్తూ వంగిపోయిన ఒక పండు ముసలివాడు కనిపించాడు. రాజమూర్తికి అతనిపై జాలి కలిగింది. అతను గుర్రాన్ని ఆపి, "తాతయ్యా, కట్టెల మోపు నేను మోసుకు రానా?" అని అడిగాడు.

ముసలివాడు తలపైకెత్తి చూడలేదు. కనీసం సమాధానం కూడా చెప్పకుండా ఇంకా ఎండుపుల్లలు ఏరడంలో నిమగ్నుడై కనిపించాడు. రాజమూర్తికి చాలా వింతగా తోచింది. సూర్యుడు పడమటి దిశకు చేరడంతో ఆయన వెనుదిరిగి వచ్చి, గుర్రాన్ని యోగికి అప్పగించి నమస్కరించాడు.

"దారిలో నీకు ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి ఏమిటి?" అని అడిగాడు యోగి చిన్నగా నవ్వుతూ.

రాజకీర్తి తాను చూసిన ముసలివాణ్ణి గురించి చెప్పాడు.

"నువ్వు అందిస్తానన్న సాయాన్ని ఆ ముసలివాడు ఎందుకు వద్దన్నాడో తెలుసా?" అని అడిగాడు యోగి.

"తెలియదు మహాత్మా. అతడొక మాట కూడా మాట్లాడలేదు," అన్నాడు రాజమూర్తి.

"ఇలాంటి స్వల్ప విషయాలు కూడా తెలియని నువ్వు, మునుముందు రాజువైతే కష్టతరమైన ప్రజాపాలనను ఎలా సమర్థవంతంగా నిర్వహించగలవు? నువ్వు మూర్ఖుడివి. రాకుమారుడిగా ఉండ తగవు. నిన్నిప్పుడే శిలగా మార్చేస్తున్నాను," అన్నాడు యోగి.

రాజమూర్తి కూడా రాకపోయేసరికి రాజు విచారానికి గురయ్యాడు. మూడవ కుమారుడు రాజసింహుడు తండ్రిని ఓదార్చి అన్నలను వెతుక్కుంటూ వెళతానన్నాడు.

తెల్లవారగానే అన్నలు వెళ్ళిన మార్గంలో బయలుదేరి రాజసింహుడు అడవిని చేరుకుని,

కొలను దగ్గర మేస్తున్న గుర్రాలనూ, యోగినీ చూశాడు. పక్కనే వున్న రెండు రాతి స్తంభాలనూ, వాటిలో స్పష్టంగా కనిపించిన తన అన్నల ముఖ పోలికలనూ చూసి ఆశ్చర్యపోయాడు. యోగిని సమీపించి నమస్కరించి తన అన్నల గురించి అడిగాడు.

"అవును. వాళ్ళు ఇక్కడికి వచ్చారు," అంటూ మందహాసం చేసిన యోగి, "నా గుర్రాలను తీసుకుని వెళ్ళి సాయంకాలానికి తిరిగివచ్చారు. వాళ్ళు చూసిన దృశ్యాల అంతరార్థాన్ని గురించి అడిగితే చెప్పలేక పోయారు. నేనే వారిని శిలా స్తంభాలుగా మార్చేశాను," అన్నాడు.


"వాళ్ళు మళ్ళీ మనుషులయ్యే మార్గం సెలవివ్వండి, మహాత్మా," అన్నాడు రాజస్నేహి.

"ఆ గుర్రాలలో ఒకదానిని అధిరోహించి ముందుకు వెళ్ళు. ఏదైనా వింత దృశ్యం కనిపిస్తే వచ్చి నాతోచెప్పు. దానిని గురించి చక్కని వివరణతో నా ప్రశ్నకు సరైన సమాధానం ఇచ్చావంటే నీ ముగ్గురన్నదమ్ములు మూడు గుర్రాలమీద హాయిగా రాజధానిని చేరుకోవచ్చు," అన్నాడు యోగి.

రాజస్నేహి కొంతసేపు తీవ్రంగా ఆలోచించాడు. తన అన్నలను కాపాడుకోవడానికి తన అదృష్టాన్ని పరీక్షించాలన్న నిర్ణయంతో, యోగికి నమస్కరించి, ఆయన చూపిన దిశగా గుర్రం మీద బయలుదేరాడు. అతడు ఎంతదూరం వెళ్ళినా ఎలాంటి విచిత్ర దృశ్యం గానీ, వింత వ్యక్తి గానీ తారసపడలేదు. చాలా దూరం వెళ్ళడం వల్ల అతడికి దాహం వేసింది. గుర్రానికి కూడా కాస్సేపు విశ్రాంతినిద్దాం అన్న ఉద్దేశంతో ఒక కొలను గట్టున గుర్రం దిగాడు. గుర్రాన్ని పచ్చిక మేయడానికి వదిలి తను దాహం తీర్చుకోవడానికి కొలను దగ్గరికి వెళ్ళాడు. నీళ్ళ దగ్గరికి వెళ్ళి, వంగి దోసిలితో నీళ్ళు అందుకోబోయాడు. నీళ్ళు చేతులకు అందకుండా కుంచించుకు పోవడం గమనించి ఉలిక్కిపడ్డాడు. నీళ్ళలో దిగి మరికొంత ముందుకు వెళదామని రెండడుగులు వేశాడు. నీళ్ళు రెండడుగులు వెనక్కు వెళ్ళాయి. అతడు లోపలికి వెళ్ళే కొద్దీ నీళ్ళు ఇంకా లోపలికి వెళ్ళసాగాయి. అతడు కొలను మధ్యకు చేరుకునేసరికి చుట్టూ ఇసుక తప్ప, బొట్టు నీళ్ళు కంటబడలేదు!

అమితాశ్చర్యంతో వెనుదిరిగిన రాజస్నేహి యోగి వద్దకు వచ్చాడు. తనకు ఎదురైన అనుభవాన్ని చెప్పాడు. అంతావిన్న యోగి, "ఈ విచిత్ర అనుభవం ద్వారా నువ్వు గ్రహించిందేమిటి?" అని అడిగాడు.

రాజస్నేహి ఎంత ఆలోచించినా సరైన సమా





ధానం స్ఫురించలేదు. యోగికి ఆమోదయోగ్యమైన సమాధానం చెప్పలేకపోయాడు. "రాకుమారా, నువ్వూ కూడా నీ అన్నలకన్నా తెలివైనవాడివేం కాదు. నీకూ, నీ అన్నల గతి తప్పదు," అన్నాడు యోగి.

మరుక్షణమే రాజస్నేహి కూడా శిలాస్తంభంగా మారిపోయాడు.

అన్నలను వెతుక్కుంటూ వెళ్ళిన రాజస్నేహి కూడా ఎంతకూ రాకపోయే సరికి రాజభవనంలోని రాజు తీవ్రమైన ఆందోళనకు లోనయ్యాడు. తనే చేజేతులా వారిని దేశాటనకని పంపి ఈ దుస్థితికి కారణమైనట్టు భావించి విలవిలలాడిపోయాడు. వాళ్ళ కేమయిందో ఎవరికీ తెలియదు. రాకుమారులను వెతకడానికి సైన్యాన్ని వినియోగించాలని మంత్రి సలహా ఇచ్చాడు. అయినా రాజు వినలేదు. తన కుమారులను వెతుక్కుంటూ తనే స్వయంగా వెళ్ళాలనుకున్నాడు.

మరునాడు వేకువజామున తన కుమారులు వెళ్ళిన మార్గం గుండా వెళ్ళి, అడవిని చేరి, మేస్తున్న గుర్రాలకేసి ప్రశాంతంగా చూస్తున్న యోగి సమక్షానికి చేరుకున్నాడు. అవ్య నకున్న యోగ శక్తుల ద్వారా, యోగి తన కుమారుల ఆచూకీని తెలియజేయగలడని రాజు ఆశించాడు. రాజు యోగిని సమీపించి నమస్కరించి, "మహాత్మా, నా ముగ్గురు కుమారులు దేశసంచారం చేస్తూ ఇటుకేసి తప్పక వచ్చి ఉంటారనుకుంటాను ...." అంటూ ఇంకా ఏదో చెప్పబోయేంతలో యోగి అడ్డుపడి, "అవును మహారాజా, వచ్చారు. వారిని నేను మూడు ప్రశ్నలు అడిగాను. చాలా సులభమైనవి. కాని సమాధానం చెప్పలేకపోయారు. అలాంటి మూఢులకు మున్ముందు రాజ్యపాలన చేసే అర్హత లేదు. అందుకే వారిని శిలాస్తంభాలుగా మార్చివేశాను. అదిగో చూడు!" అన్నాడు.

రాజు మూడు రాతిస్తంభాలనూ, వాటి పైభాగంలో తన కుమారుల ముఖజాడలూ చూసి దిగ్భ్రాంతి చెందాడు. కొంతసేపు మౌనం వహించి, ఆ తరవాత, "ఆ ప్రశ్నలేవో చెప్పండి. నా బిడ్డల తరఫున నేను సమాధానాలు చెప్పడానికి ప్రయత్నిస్తాను," అన్నాడు.

"నీ జ్యేష్ఠ కుమారుడు రాజకీర్తి తోటమాలి లేని ఒకతోటను చూశాడు. కుంచెగా మన్ని పిల్లలు ఉన్నట్టుండి కొడవళ్ళుగా మారి, తోటలోని పిళ్ళను, కాయలను తెగనరకడం ప్రారంభిం

చాలు. దీని అంతరార్థం ఏమిటి?'' అని అడిగాడు యోగి.

''తోటలోని చెట్టు చేమలను కాపాడడానికే కంచె ఏర్పాటు చేయబడింది. తన యజమాని ఆస్తిని నాశపరిచే సేవకుడిలాంటిది ఆ కంచె,'' అన్నాడు రాజు.

యోగి మందహాసం చేసి, రెండవ రాకుమారుడు చూసిన దృశ్యం గురించి చెప్పి, ''రాజా! ఆ ముసలివాడు మోస్తున్న బరువైన కట్టెల మోపు చాలదని ఇంకా ఎండు కట్టెలు ఏరుతూనే ఉన్నాడు. దీని భావం ఏమిటో చెప్పగలవా?'' అని అడిగాడు.

''ఆ ముసలివాడు తన దగ్గర ఉన్న దానితో తృప్తి చెందలేదు. పర్యవసానాలను గురించి పట్టించుకోకుండా ఇంకా ఇంకా కావాలని ప్రాకులాడే దురాశాపరుల దురవస్థకు చిహ్నం ఆ దృశ్యం!'' అన్నాడు రాజు.

''బాగా చెప్పావు,'' అని మరొక్కసారి మందహాసం చేసిన యోగి, ''నీ చిన్న కుమారుడు దాహం తీర్చుకోవడానికి వెళితే కొలను లోని నీళ్ళు దూర దూరంగా వెళ్ళిపోయాయి. మరి దీని వివరణ ఏమిటి రాజా?'' అని అడిగాడు.


''సంపదలు ఉన్నప్పుడు దుబారాగా ఖర్చు చేసి, పనికిమాలిన వాటికోసం వృథా చేసేవారికి చివరికి ఏదీ మిగలదు!'' అన్నాడు రాజు.

మరుక్షణమే రాకుమారులు ముగ్గురూ నవ్వుతూ కనిపించారు. రాతిస్తంభాల జాడలేదు.

''నా కుమారులకు మళ్ళీ ప్రాణదానం చేసిన తమకు నేను జీవితాంతం ఋణపడి ఉన్నాను. తమ ఆశీస్సులతో వారిని రాజధానికి తీసుకువెళతాను. తమరు కరుణతో రాజధానికి విచ్చేసి, నా కుమారులకు విద్యాబుద్ధులు నేర్పి వారిని వివేకవంతులుగా తీర్చిదిద్దాలని ప్రార్థిస్తున్నాను,'' అన్నాడు రాజు యోగికి చేతులెత్తి నమస్కరిస్తూ.

రాజు ప్రార్థనకు యోగి అంగీకరించాడు. ''మీరు ముగ్గురూ మీ తండ్రితో రాజధానికి బయలుదేరండి, నేను త్వరలో వస్తాను,'' అని రాకుమారులను ఆశీర్వదించాడు.

రాజూ, రాకుమారులూ సంతోషంగా రాజధానికి బయలుదేరారు. మరి కొన్నాళ్ళకు రాజధానికి వచ్చిన యోగికి, భక్తిప్రపత్తులతో మేళతాళాలతో స్వాగతం పలికారు. యోగి రాకుమారులను వివేకవంతులుగా, ఆదర్శపాలకులుగా తీర్చిదిద్దాడు.





దాసీపుత్రుడు

బ్రహ్మదత్తుడు కాశీరాజ్యాన్ని పాలించే కాలంలో, బోధిసత్త్వుడు గొప్ప ధనికుడుగా పుట్టాడు. ఆయన పెరిగి పెద్దవాడై, పెళ్ళి చేసుకున్నాడు. కొంతకాలానికి బోధిసత్త్వుడికొక కుమారుడు కలిగాడు. అదే రోజున ఆ ఇంటి దాసెదానికి కూడా ఒక మగపిల్లవాడు పుట్టాడు. వాడికి కటాహికుడు అని పేరు పెట్టారు.

ధనికుడి కుమారుడూ, దాసీపుత్రుడైన కటాహికుడూ పెరిగి పెద్దవాళ్ళు కాసాగారు. ధనికుడి కుమారుడు చదవటానికి వెళ్ళేటప్పుడు, కటాహికుడు అతని పలకా, పుస్తకాలూ తీసుకుని వెంటవెళ్ళి వస్తూండేవాడు. ధనికుడి కొడుకు నేర్చుకున్న చదువంతా, దాసెపుత్రుడూ నేర్చుకున్నాడు.


చదువుకున్నవాడనీ, తెలివైనవాడనీ కటాహికుడికి పేరు వచ్చింది. అన్నీ ఉండి కూడా తాను నౌకరు స్థాయిలోనే ఉండటం కటాహికుడికి ఎక్కడలేని బాధా కలిగించింది.

తన విద్యకూ, తెలివితేటలకూ తగిన స్థానం సంపాదించాలని వాడికి బలమైన కోరిక పుట్టింది. ఇందుకుగాను ఒక ఉపాయం ఆలోచించాడు.

కాశీకి కొన్ని కోసుల దూరాన ప్రత్యంత దేశంలో బోధిసత్త్వుడి మిత్రుడొక లాధికారి ఉన్నాడు. అతనికి తన యజమాని రాసినట్టుగా, కటాహికుడొక జాబు రాశాడు:

"నేను నా కుమారుణ్ణి నీ వద్దకు పంపిస్తున్నాను. మనమూ, మనమూ వియ్యమందటం ఉచితంగా ఉంటుందని, నా విశ్వాసము. కనుక నువ్వు వాడికి నీ కుమార్తెనిచ్చి వివాహము చేసి, నీ ఇంటనే ఉంచుకోనేది. తీరిక చేసుకుని నేను వచ్చి, నీ దర్శనం చేసుకోగలను."

ఈ విధంగా ఉత్తరం రాసి కటాహికుడు దాని మీద తన యజమాని ముద్రికవేసి, ప్రత్యంత దేశానికి వెళ్ళి, లాధికారి దర్శనం చేసుకుని, ఆయనకు ఉత్తరం అందించాడు.



లక్షాధికారి ఉత్తరం చూసి ఉబ్బి తబ్బిబ్బయ్యి పొయ్యి, కటాహకుడికి తన కుమార్తెనిచ్చి, ఒక శుభముహూర్తాన పెళ్ళి చేశాడు.

కటాహకుడికిప్పుడు అంతు లేని నౌకర్లు. దుస్తుల విషయంలో, భోజనం విషయంలో, ఇతర విలాసాల విషయంలో అతనికి రాజోపచారంగా జరిగిపోతున్నది.

ఈలోపల బోధిసత్వుడికి, కటాహకుడేమైనాడా అని సందేహం వచ్చింది. ఆయన అతన్ని వెదకటానికి, నాలుగు వైపులకూ మనుషులను పంపాడు. వారిలో ఒకడు ప్రత్యంత దేశం వెళ్ళి, కటాహకుడు ఒక లక్షాధికారి కూతురును పెళ్ళాడి, తనూరు మార్చుకుని, తాను ఫలానా కాశీ ధనికుడి కుమారుణ్ణని చెప్పుకుంటున్నట్టు తెలుసుకున్నాడు.

ఈ వార్త తెలియగానే బోధిసత్వుడు చాలా నొచ్చుకున్నాడు. తాను స్వయంగా వెళ్ళి కటాహకుణ్ణి తీసుకువద్దామని ప్రత్యంత దేశానికి బయలుదేరాడు. ఆయన వస్తున్నాడన్న వార్త తెలియగానే, కటాహకుడు బెదిరిపోయాడు.

తన యజమాని వచ్చి, నిజం తెలుపుకొనకముందే, తాను ఆయనను మంచి చేసుకుని, జరిగినదంతా చెప్పి క్షమాపణ వేడుకుందామనుకున్నాడు.

అయితే, తాను యజమాని దగ్గిర నౌకరులా ప్రవర్తించటం చూసి అందరూ అనుమానపడవచ్చు. అందుచేత కటాహకుడు తనానువకులతో, "నేను అందరి కొడుకుల వంటి వాణ్ణి కాను. నాకు, నా తండ్రి మీద ఎంతో పూజ్యభావం. నేను, నా తండ్రి భోజనం చేస్తుంటే, పక్కన నిలబడి విసురుతాను. ఆయనకు మంచినీరూ అవీ నేనే స్వయంగా అందిస్తాను," అంటూ తాను నౌకరు చేసే పనులన్నీ వర్ణించి చెప్పాడు.

తరవాత కటాహకుడు తన మామగారి దగ్గిరకు వెళ్ళి, "మా నాన్న వస్తున్నాడు. నేనాయనకు ఎదురువెళ్ళి తీసుకువస్తాను," అని చెప్పాడు. లక్షాధికారి సరేనన్నాడు.

కటాహకుడు తన యజమానిని అంత దూరానే కలుసుకుని, ఆయన కాళ్ళ మీద పడి, తాను చేసినదంతా చెప్పి, తనకు అపాయం రాకుండా కాపాడమని అభయం కోరాడు. బోధిసత్వుడు అభయం ఇచ్చాడు. తరవాత కటాహకుడు బోధిసత్వుడితో సహా, మామగారి ఇంటికి వచ్చేశాడు.

లక్షాధికారి బోధిసత్వుణ్ణి చూసి ఎంతగానో ఆనందపడి, "తమరు కోరిన ప్రకారమే

వూ అవ్మాయిని నీవు వాడికిచ్చి పెళ్ళి చేశావు,'' అన్నాడు.

బోధిసత్వుడు తప్తిపడినట్టు కనిపించి కటాహకుడితో, తన కువూరుడితో లాగే వూట్లాడాడు.

తరవాత ఆయన లక్షాధికారి కుమార్తెను పిలిచి, ''అవ్మా, నా కువూరుడు నిన్ను సరిగా చూసుకుంటున్నాడా?'' అని అడిగాడు.

''ఆయునలో వురే లోపం లేదు గాని, భోజనం దగ్గర ఆయునకు ఒకటీ రుచించదు. ఎన్ని విధాల వుంచి వంటకాలు చేసినా, ఏదో ఒక తప్పు పిడతాడు. ఏం చేసి ఆయునను తప్తిపరచాలో, ఎంత ఆలోచించినా తెలియుకుండా వున్నది,'' అన్నది కటాహకుడి భార్య.

''అవునా. వాడు తిండి దగ్గర లోగడ కూడా ఇలాగే నానాతిప్పలూ పెట్టేవాడు. అందు చేత ఈసారి వాడు భోజనానికి కూర్చుని ఇది బాగా లేదు, అది బాగాలేదు అన్నప్పుడు ఒక శ్లోకం చదువుూఆ శ్లోకం నీకు రాసి ఇస్తాను. దాన్ని బాగా కంఠస్థం చెయ్యి. అది చదివావంటే, వాడు తప్పులు పెట్టటం వూనేసి, పెట్టినదేదో తింటాడు,'' అంటూ బోధిసత్వుడు ఆమెకు ఒక శ్లోకం రాసి ఇచ్చాడు.

బోధిసత్వుడు కొద్ది రోజులు అక్కడవుండి, కాశీనగరానికి తిరిగి వెళ్ళిపోయాడు. ఆయన వెళ్ళగానే కటాహకుడు వురింతగా విజృంభించాడు. భోజనం వుుందు కూర్చునివడ్డించిన ప్రతి పదార్థాన్నీ, నిందించసాగాడు.

ఒకరోజున కటాహకుడు ఇలా చీదరించుకుంటూ వుూటే, అతడి భార్య ఈ శ్లోకం చదివింది :

''బహుంపి సా వికత్థేయ్య అంఞం
జనపదం గతో,
అన్వాగంత్వాన దూసెయ్య భుంజ
భోగే కటాహిక.''

(కటాహకుడు అనేక విధాల తిట్లు తిని, వేరొకచోటుకు పోయు, ఇతరులను దూషిస్తూ సకల భోగాలూ అనుభవిస్తాడు.)

దీని అర్థం కటాహకుడి భార్యకు తెలియుదు. కాని కటాహకుడు వూత్రం, తన యుజమానితనూ ఆర్యతో సహా, తన రహస్యవుంతా భార్యకు చెప్పేశాడని భయుపడిపోయూడు.

ఆ తరవాత అతడు ఏది వడ్డిస్తే అది తిని సంతప్తిపడుతూ, సుఖంగా కాలక్షేపం చేశాడు.





విష్ణు కథ

''సూత వు నీంద్రా! విష్ణి మాతన వు రొక ర్రూ పివై నక ష్ణు ర్రు గా గోలోకంలో ఉంటాడని విన్నావు. ఆ క ష్ణు ని గు రించి వినగోర్ర తు న్నావు!'' అని వు న్ర లు కోరగా సూ తు ర్రు చెప్పనారంభించాడు:

సిత్యలోకానికి పైన గోలోకవు ఉంది. అది అనేక న క్షత్ర సివ్వు దాయా లతో ఎల్లప్పుడ్రూ వెన్నెలవంటి వెలుగుతో నిండి ఉంటుంది. విష్ణువు అతి గాఢమైన నీలపు రంగుతో నల్లని వాడ్ర గా క ష్ణు డనేనావు ంతో, అక్కడ ప్రవహించే దివ్యనది విరజానది ఒడ్డు న తు లసీవనంలో వు రళిని పై రించి దివ్యగానం చేస్తూ ండగా మురళి నుండి వెలువడే నాదము రాధగా ర్రూ పొందాల్చింది.


రాధ ప్రక తి, క ష్ణు ర్రు పుర్రు షు డ్రు గా వీడని జంటగా గోలోకంలో వి హరిస్తూ ఉంటార్ర. క ష్ణు ణ్ణి ఎల్లప్పుడ్రూ సు దావు ర్రు సేవిస్తూ ఉంటాడ్రు.

రాధాదేవి శరీరం న్ర ండి అనేకవు ంది గోపికలు పుట్టార్ర. విరజానది స్త్రీ ర్రూ పం ధరించి బ ందాదేవిగా క ష్ణు ణ్ణి గ్రుర్రువు తో ఆరాధిస్తూన్నది.

ఒకప్పుడ్రు రాధాక ష్ణు లు అన్ర రాగ బద్ధు లై ఏకాంతంలో ఉండగా అక్కడకు క ష్ణు డి కోసం విరజ వచ్చింది. రాధ కోపించి ఆమెను భూ లోకంలో పుట్టువు ని శపించింది. అలాగ శపించడం అనుచితమైన పని అని సుదా వు ర్రు రాధతో అన్నాడ్రు.

''న్ర వ్వూ కూ డా భూ వ్మీ ద రా క్షసు డవై పుట్టు!'' అని రాధ అతణ్ణి శపించింది.

విరజ రాకుమార్తెగా తులసి, బృంద అనే పేర్ల గలదిగా పుట్టింది.



ఒకప్పుడు దేవేంద్రు డు కైలాసం వెళ్ళి, ద్వారానికి అడ్డంగా రు ద్రభటు ని రూ పంతో ఉన్న శివుణ్ణి తెలు సు కోలేక వజ్రాయు ధాన్ని ప్రయోగించాడు . శివుడు నిజరూ పంతో మూ డో కంటిని తెరిచాడు . ఇంద్రు డు ర ంచమ ని సాగిలపడ్డాడు . శివుడు నేత్రం నుండి వెలు వడిన రోషాగ్నిని సము ద్రంలోకి పంపాడు . అదే సము ద్ర న రాధాదేవి శాపంవల్ల సు దా ము డు గోలోకం నుండి అగ్నిహోత్రంలో పడి సము ద్రంలో తెల్లనిశంఖాన్ని శిరస్సున ధరిం చిన బాలుడై పుట్టాడు.

సు దాము డు , క ష్ణు డు ఇద్దరూ ఒకటే! క ష్ణు డు తనపార్శ్వచరు డైనసు దాము నిపైగల అభిమా నంతో, ఆ బాలకుడికి అజేయమైన క ష్ణకవచాన్ని ప్రసాదించాడు .

సము ద్రం ఒడ్డు న మిత్రు నికోసం తపస్సు చేస్తున్న దంభు డు అనే రా సరాజు ఆ పిల్ల వాణ్ణి జలప్రసాదితుడైన కుమారు డిగా తీసు కు న్నాడు . అతడు జలంధరు డు , శంఖచూ డు డు అని పిలు వబడ్డాడు .

తు లసీ విష్ణు మూ ర్తి తన భర్తగా తలం చు తూ , విష్ణు మూ ర్తి ఆరాధిస్తూ తపస్సు చేస్తూండగా జలంధరుడు ఆమెను చూశాడు.

జలంధరు డు తు లసీ తండ్రి ధర్మధ్వజు డిని, తు లసీని తనకిచ్చి వివాహం చేయ మ ని కోరాడు .

జలంధరు డితో తు లసీ వివాహం జరిగింది. తులసి తన భర్తనే తన దైవంగా ఎంచి పతి వ్రతగా మెసులుతూ ఉన్నది.

జలంధరు డు రా సబలాల్ని కూడగట్టు కొని ము ల్లోకాలు జయి ంచాడు .


తు లసి దేవి పాతివ్రత్య మ హిమ వల్ల అత నికి ఎక్కడా ఎటు వంటిహానీ జరగలేదు .

తులసి సౌందర్యానికి జలంధరుడామెను వివాహమా డాడే కాని, అతని రా సితత్వానికి, ఆమె సాత్వికతత్వం పెళ్ళిలోనే నచ్చలేదు. పెళ్ళిపీటల మీది నుంచి లేచింది మొదలు అతడు ఆమెను చూడటమే మానేశాడు.

తు లసీ సదా భర్తనే తలంచు తూ , వెతం పేమ న్న అతని అడు గు జాడలనే ఆరాధి స్తూ న్నది.

జలంధరు డు రా సి సామ్రా ట్టయి క ష్ణ కవచ ప్రభావంతో ము ల్లోకాలను జయి ం చాడు .

కలహభోజను డైన నారదు డు పార్వతి అందం గు రించి వర్ణించగా, జలంధరు డు కైలాసం మీదకు దాడిచేసి, "మ ంచిగా పార్వ తిని ఇస్తు ఇచ్చామాలేదా యు ద్ధానికి రా!"



అని శివుడిపైవిజ ంభించాడు . శివుడు విసి రిన త్రిశూ లం జలంధరు డి రొమ్ము తాకి ఖంగు మంటూ కిందపడింది.

పార్వతి భయంతో పారిపోయి రాధా దేవిని ప్రార్థించింది.

రాధ పార్వతితో, ''జలంధరుడు శివుడి నేత్రాగ్ని నుంచే పుట్టాడు . శివుడి వల్లనే అతని సంహారం జరగాలి. అయితే అతనికిగల కష్టకవచం వల్ల ఏ ఆయుధమూ అతని కెట్టు వంటి హానీ చేయలేదు . తులసీదేవి పాతివ్రత్య మహిమ వల్ల అతనికి ప్రాణభయం లేదు! విష్ణు మాయకు అతీతమైనది ఏదీ లేదు . నీవువిష్ణుమూర్తి ప్రార్థించు , ఏం చేసినా అతడే చేస్తాడు !'' అని చెప్పింది.

పార్వతి ప్రార్థన విని విష్ణుమూర్తి వృద్ధ బ్రాహ్మణరూపంతోవెళ్ళి, హిమాచల శీతలా నికి గజగజ వొణికిపోతూ జలంధరుణ్ణి అనేక విధాలుగా పొగిడి, ''వీరాధి వీరుడివైన నీకు వేరొక కవచమెందుకు? చలిజ్వరంతో చస్తున్న నాలాంటివాడికిస్తేవా బతికిపోతాను !'' అన్నాడు.

జలంధరుడు దర్పంతో, ''ఔను ! కష్ట కవచం నాకేల? తీసుకో!'' అని బ్రాహ్మడికి దానం ఇచ్చేశాడు .


తరవాత విష్ణుమూర్తి జలంధరుడి రూపంతో తులసీదేవి మందిరంలోకి వెళ్ళాడు. అక్కడ కైలాసంలో శివుడికీ, జలంధరుడికీ యుద్ధం జరుగుతున్నది.

ఒకానొకప్పుడు గండకి అనే దేవవేశ్య భూలోకానికి చేరి విష్ణుమూర్తి గూర్చి గొప్ప తపస్సు చేసింది. విష్ణుమూర్తి ప్రత్యక్షమై ఏం కావాలో కోరుకోమన్నాడు . ''దేవా! నిన్ను నాలో రత్నినిధులా దాచుకొన్నట్లుగా గుప్తపరుచు కోవాలి,'' అన్నది గండకి.

విష్ణుమూర్తి ''తథాస్తు, గండకీనదిగా ప్రవహించు . నీ జలాల్లో, నేను సాలగ్రామాలై ఉంటాను !'' అని చెప్పాడు. గండకి నదిగా మారింది.

తులసీదేవి విష్ణుమాయా ప్రభావానికి లోనై, తన పెనిమిటి ఇన్నాళ్ళకు వచ్చినందుకు ఆనందంతో భర్త పాదాలపై పడి తిరిగా పింలో ఉన్న విష్ణుమూర్తి పాదాలకు ప్రణమిల్లింది. అదే సమయంలో శివుడు జలంధరుడి కంఠాన్ని త్రిశూలంతో ఛేదించాడు . ఆ శిరస్సు ఎగిరి వచ్చి తులసీదేవి చేతులకు తగులుతూ పడింది. విష్ణుమూర్తి నిజరూపం పొందాడు .

తులసీ తెగిపడిన భర్తశిరస్సును చూసి, భయం నుంచి విముక్తురాలై ''ఓ, విష్ణూ! నన్ను మోసగించినందుకు నువ్వు రాయిగా మారు !'' అన్నది.



విష్ణు మాచిర్న నవ్వూచిందిస్తూ, ''తు లసె సితీ! సింతోషింతో నీ శాపాన్ని శిరసావహిస్తు న్నాను . నీ భర్త జలంధరు ఢు ఎవరో కాదు . స్రి దావు డే! నేనే క ష్ణి, స్రి దావు ల రూ పా లతో గోలోకంలో ఉంటాను .

వివాహానికి పై ర్వం న్రు మ్మూనన్ను పితిగా కోరు తూ ఆరాధించినదానివే! వివాహిం జరి గాక ధర్మాన్నన్రు సిరించి సితీలోకానికి ఆదర్శ ప్రాయు ంగా పిరవు సాధ్విగా, సితీతు లసీగా వర్తించావూ నీవూషివి త్రతకు చిహ్నాంగా తులసిచెట్టుగా భూమీమ్మద మొలుస్తావు. తు లసీ నాకు అత్యంత ప్రెతిపాత్రంగా ఉంటుంది. తులసి సన్నిధిలో నేనెప్పుడూ శిలా రూ పింతో ఉంటాను !'' అని చెప్పాడు.

విష్ణు మాగండకీ నదిలో సాలగ్రావు శిలల రూ పింతో అవతరించాడు . తు లసీ సిహి గ మనం చేశాక తులసి చెట్టుగా మొలిచింది.

గండకీనదిలో అపియూ పింగా దొరికే సాల గ్రామ శిలలను తులసిచెట్టు మొదట ఉంచి అర్చించడం ఏర్పడింది. తు లసీ దళాలు సాలగ్రావు శిలప్పైరాలు తూ ఉంటే విష్ణుమా పవిత్రమైన తులసి మాలలు ధరిస్తూంటాడు .

ఒకప్పుడు వు హిర్షులు త్రివ్రూర్తులలో ఎవరు గొప్ప? అనేది తేల్చుకురవ్మని భ గు వు హిర్షిని పింపారు . భ గు మాసిత్యలోకం వెళ్ళాడు. అక్కడ సరస్వతీదేవి వీణావాద వూ ధు రిలో వు నిగితేల్తూన్న బ్రహ్మా అతణ్ణి కనీసం చూడనైనా లేదు.

కైలాసిం వెళ్తే పార్వతితో న త్యం చేస్తున్న పిరవు శివుడు భ గు వు హిర్షిని చీదరించు కు న్నాడు . భ గు వు హిర్షికి రెండు పిరాభవాలతో ఒళ్ళు వు ండిపోయింది. అతని పాదానికి కన్ను ఉన్నది. అంచేత అతనికి అహంకారం మెండు.

భృగువు కోపంతో వైకుంఠానికి చేరాడు. లక్ష్మీసేవ్రే తంగా శేషితల్పశాయి అయిన విష్ణువును చూసి, రివ్వున వెళ్ళి భృగుమహర్షి విష్ణు వక్షస్థలాన్ని పాదంతో తన్నాడు . విష్ణు వ్రూర్తి దిగ్గున లేచి వు హిర్షికి ప్రిణవిల్లి, అత ని పాదాన్ని త లప్పై పెట్టుకొంటూ, ''వు హిర్షిసిత్తవ్రూ, నీ వు ధు పాదారవిందవ్రు నా కఠిన వక్షాన్ని తాకినందు న ఎంత కవ్రిలి పోయిందో గదా!'' అంటూ పాదాన్ని ఒత్తుత్తు న్నట్టే ఒత్తుతూ, పాదం అడు గు న ఉన్న కంటిని నొక్కి చిదివి వేశాడు . పాదనేత్రం చిదగడంతో భ గు వు హిర్షి అహంకారం కూడా చిదిగి పిటాపించలైంది. భ గు మాబిష్ణి వుర్ను స్తుతించి, వెళ్ళి విష్ణువు గొప్పతనాన్ని మును లకు వివరించి చెప్పాడు.

విష్ణుమూర్తి వక్షస్థలం మీద తాను ఉన్నప్పుడు భృగుమహర్షి తన్నడం లక్ష్మీదేవికి గొప్ప అవమానంగా తోచింది. ఒక ముని పాదస్పర్శతో అపవిత్రం అయినట్టుగా ఎంచి వైకుంఠంలో ఉండకుండా భూలోకానికి చేరి తపస్వినిగా తపోదీక్షలో మునిగింది.

విష్ణుమూర్తి లక్ష్మికోసం మానవరూప వటుడి రూపంతో భూమిని చేరి అరణ్యాలు వెతుకుతూ శ్రీనివాసుడు అనే పేరుతో వకుళాదేవి ఆశ్రమాన్ని చేరాడు. వకుళామాత కృష్ణావతారంలో యశోద.

చిరకాలానికి వేవిల్లైన కృష్ణుడు వచ్చినప్పుడు యశోద కృష్ణుడితో, "తల్లికి కుమారుడి పెళ్ళి చేయాలని ఉండే కోరిక ఎంత గొప్పదో నీకు తెలియదు కాదు, నాకది తీరింది కాదు!" అని వాపోయింది. అప్పుడు కృష్ణుడు, "అమ్మా! వచ్చే జన్మలో నీ ముచ్చట తీర్చుకుందువు గాని!" అని చెప్పాడు.

వకుళాదేవి శ్రీనివాసుణ్ణి తన కుమారుడిగా యెంచి పరమానందం పొందింది. వకుళ కుమారుడిగా శ్రీనివాసుడు ఆశ్రమంలో ఆనందంగా పెరుగుతూ వన విహారం చేస్తూండగా, ఆకాశరాజు కుమార్తె పద్మావతి చెలికత్తెలతో వనవిహారానికి అదే వనానికి వచ్చింది.

అంతలో ఒక మదించిన ఏనుగు ఘీంకారాలు చేస్తూ వనం దద్దరిల్లేలాగా పరుగున వచ్చింది. చెలికత్తెలు చెల్లాచెదరైపోయారు. తత్తరపాటుతో పద్మావతి శ్రీనివాసుడు వస్తున్న దారికి దగ్గరలో పడిపోయింది. శ్రీనివాసుడు ఏనుగుకు అడ్డు నిలిచాడు. మదకరీంద్రం



తక్కున ఆగిపోయ్యి తొండ పై త్తి పై కి్కంది. పద్మావతి చేతిని శ్రీనివాసుడు తన చేత్తోపట్టి సుతారంగా లేవనెత్తాడు.

పద్మావతి, శ్రీనివాసులకు ఒకరిపైన ఒకరికి అనురాగం ఏర్పడింది. పద్మావతి పూర్వ జన్మలో విష్ణువును పతిగా పొందాలని తపస్సు చేస్తూ, రావణుడామెను తాకిన కారణంగా యాగాగ్నిలో కాలిపోయ్యి నవేదవతి.

వకుళ అరుంధతి, సప్తర్షులు వెంటరాగా తన కుమారుడికి పిల్లను అడగడానికి ఆకాశ రాజు సదనానికి వెళ్ళింది. శ్రీనివాసుడు ఎరుకత రూపంతో వెళ్ళి కోరినవాడే పెళ్ళాడ తాడని పద్మావతికి సోది చెప్పాడు.

పద్మావతి శ్రీనివాసుల కళ్యాణం వైభవంగా కుబేరుడు పంపిన ధన కనక రత్నరాసులతో దివ్యంగా జరిగింది. శ్రీనివాసుడు పద్మావతితో బయలుదేరాడు.

నారదుడు తపస్సులో ఉన్న లక్ష్మికి శుభ వార్తవిన్నవించాడు. లక్ష్మి ఆవేశంతో బయలు దేరింది.

అల్లంతదూరంలో వస్తున్న లక్ష్మిని చూసి శ్రీనివాసుడు పద్మావతిని అక్కడ ఉంచి, చరచరా ఏడు శిఖరాలు గల శేషాద్రిని అధిగమించి చివరి తిరు శిఖరాగ్రంపైనిలబడి లక్ష్మి రాకకు ఎదురు చూస్తున్నాడు.

లక్ష్మి రాగానే శ్రీ నివాసుడు ఆమె వేడి చూపులకు బదులుగా ఎ ప్రందహాసిం చిందిస్తూ, నల్లని రాయిగా మారిపోయాడు. ఆ విగ్రహం నిండుగా తులసీ మాలలు దివ్యంగా శోభించాయి.

ఆ విగ్రహంలో విష్ణు, శివ, శక్తి అంశలు మూర్తీభవించాయి. ఇంకా ఎన్నో దివ్యరూపాలు గోచరించాయి.

ఎవరు ఏ విధంగా తలంచినా అలాగే కనిపిస్తూ శ్రీనివాసుడు, వేంకటరమణుడు, వేంకటేశ్వరుడుగా పిలువబడుతూ సప్తగిరి వేల్పుగా విష్ణుమూర్తి అక్కడ వెలిశాడు.

పద్మావతి శేషాద్రి చేరువనే అలమేలు మంగమ్మగా వెలిసింది.

లక్ష్మి తపము చరించినచోట మహాలక్ష్మిగా నిలిచింది. ఆ చోటనే కొల్హాపురం నిర్మితమై లక్ష్మి నిలయమైంది.

విష్ణుమూర్తి శేషాద్రి శిఖరాన 'కలియుగ దైవం'గా వైభవోపేతుడై విలసిల్లాడు.






స్వయంకృషి విలువ

ఒక గ్రామంలో రామశర్మ, బంగారయ్య అనే ఇద్దరు స్నేహితులు ఉండేవారు. ఇద్దరూ పేదవారే. ఒక రోజు ఇద్దరూ కలిసి ఆలోచించుకుని, ధనం సంపాదించడానికి, తమ గ్రామం నుంచి బయలుదేరారు. చాలాదూరం ప్రయాణం చేసి అలసిపోయి, వారు ఒక ముని ఆశ్రమం ముందు చతికిలబడ్డారు. ముని వారి సంగతి అంతా అడిగి తెలుసుకుని ఇలా అన్నాడు:

"నాయనలారా, నేను ఎంతో కష్టపడి ఎన్నో విద్యలు సాధించాను. మీలో ఒకడు బ్రాహ్మణుడు. బ్రాహ్మణుడికి ధనం మీద వ్యామోహం తగదు; జ్ఞానం సంపాదించి, దాన్ని పది మందికీ పంచి ఇచ్చి, పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుంటే బ్రాహ్మణజన్మ సార్థకమవుతుంది. రెండవవాడు వైశ్యుడు. కాబట్టి, అతను వ్యాపార రహస్యాలన్నీ నా వద్ద నేర్చుకుని ధన సంపాదన చేయవచ్చు. వ్యాపారం ధనం సంపాదించటానికి మాత్రమే గాక ప్రజాసేవకు కూడా ఉపయోగపడుతుందని గ్రహించినవాడే అసలైన వైశ్యుడు."

ముని సలహా ప్రకారం స్నేహితులిద్దరూ మూడు సంవత్సరాల పాటు విద్యాభ్యాసం చేశారు. రామశర్మ అనేక శాస్త్రాలలో పాండిత్యం సంపాదించాడు. బంగారయ్య వ్యాపార రహస్యాలన్నీ తెలుసుకున్నాడు. ఈ జ్ఞానంతో రామశర్మ రాజుగారి వద్ద ఆస్థానపండితుడు అయ్యాడు. బంగారయ్య వ్యాపారంలో అభివృద్ధి సాధించాడు. నాలుగైదు సంవత్సరాలు గడిచీ గడవకముందే ఇద్దరూ సంపన్నులయ్యారు.

కాలం గడిచింది. రామశర్మకు కృష్ణశర్మ అనే కొడుకు కలిగాడు. కాని ఆ కొడుకు గురించి రామశర్మకు బెంగపట్టుకున్నది. వాడు చాలా పెంకెవాడు. వాడికి చదువు మీద ఏమాత్రమూ ఉత్సాహం లేదు. ఆస్తమానమూ ఆటలతోనూ, అల్లరితోనూ కాలక్షేపం చేసేవాడు. తన కొడుకు తనంతవాడు కావటానికి



రావు శర్మ చేసిన రకరకాల ప్రియత్నాలు కొంచెం కూడా ఫలించలేదు. ఇంతలో ఒక వింత జరిగింది.

రావు శర్మ ఒకనాడు విద్యార్థులకు కొన్ని శ్లోకాలు బోధిస్తున్నాడు. అవి చాలా కఠినమైన శ్లోకాలు కావటంచేత విద్యార్థులు వాటిని గ్రహించలేకుండా ఉన్నారు. చెప్పినదే చెప్పి నోరు నొప్పిపుట్టి, రావు శర్మ కాస్సేపు విశ్రాంతి తీసుకుందామని లోపలికి వెళ్ళాడు.

తండ్రి శిష్యులకు పాఠం చెప్పటానికి పడుతున్న శ్రమ కష్ణశర్మ గమనిస్తూనే ఉన్నాడు. తండ్రి లోపలికి వెళ్ళగానే అతను వచ్చి, తండ్రి కూర్చునే ఆసనం మీద కూర్చుని, తానే పాఠం చెప్పటం మొదలు పెట్టాడు. చిత్రమేమిటంటే, రావు శర్మ నోట వింటే అర్థంకాని శ్లోకాలు కష్ణశర్మ నోట వింటూ ఉంటే విద్యార్థులకు మరింత తేలికగా అర్థమయ్యాయి.

లోపలినుంచి తిరిగి వస్తూ రావు శర్మ ఆ దృశ్యం చూసి ఆశ్చర్యపోయాడు. తన కొడుకు తెలివి తక్కువవాడు కాడు. వాడి జ్ఞాపికశక్తి కూడా గొప్పది. చదువుకుంటే వాడికి అవలీలగా ఎంత చదువైనా వస్తుంది.

రావు శర్మ ఈమాటే అంటే, కష్ణశర్మ, ''ఎందుకు చదువుకోవాలి?'' అని అడిగాడు.

''పదిమందిచేతా గౌరవం పొందాలన్నా, ధనం సంపాదించాలన్నా విద్య చాలా అవసరం. ఇది నువ్వు ఎంత త్వరగా గ్రహిస్తే అంత మంచిది,'' అన్నాడు రావు శర్మ.

''మహాపండితుడి కొడుకునని అందరూ నన్ను గౌరవిస్తారు. బ్రాహ్మణ్ణి గనక పూజిస్తారు. ధనవంతుడి కొడుకును, ఇంక సంపాదించేదేమిటి?'' అని కష్ణశర్మ అడిగాడు.

కొడుకు బుద్ధి రావు శర్మకు అర్థమయింది. దాన్ని మార్చటానికి ఏం చెయ్యాలా అని ఆయన ఆలోచిస్తూ ఉండగా, ఆయన ఇంటికి బంగారయ్య వచ్చాడు. ఇద్దరూ కలుసుకుని మాట్లాడుకోవటంలో, బంగారయ్య కూడా తన కొడుకును గురించి ఇలాగే బాధపడుతున్నట్టు బయటపడింది. బంగారయ్య కొడుకు వరాలయ్య కూడా జులాయి వాడుగా తయారై, తండ్రి తనను దారిలో పెట్టటానికి ప్రయత్నించినప్పుడల్లా, ''ధనవంతుడి కొడుకును! నాకు జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఏమిటి?'' అంటున్నాడు.

మిత్రులిద్దరూ కూర్చుని ఒక పథకం వేశారు. ఆ పథకం ప్రకారం బంగారయ్య, తన కొడుకును రావు శర్మ ఇంట వదిలి, తాను భార్యతోసహా వ్యాపారం మీద నగరం విడిచి

వెళ్ళిపోయాడు. వెళ్ళేటప్పుడు ఆయన తన కొడుక్కు సేవలు చెయ్యటానికి ఇద్దరు సేవకులను పెట్టి వెళ్ళాడు.

కృష్ణశర్మకూ, వరాలయ్యకూ మంచి స్నేహం ఏర్పడింది. ఇద్దరూ ఒకేరకం మనుషులు, వరాలయ్య సేవకులు కృష్ణశర్మకు కూడా సేవలు చేస్తూ ఉండేవాళ్ళు.


రెండు నెలలు గడిచాయి. రామశర్మ ఒకరోజు వరాలయ్యను పిలిచి, "మీ నాన్న డబ్బు కావాలని కబురు చేశాడు. మీ ఇల్లు అమ్మి డబ్బు పంపించు," అన్నాడు.

వరాలయ్య పట్టించుకోలేదు.

మరోనెల గడిచింది. ఒకరోజున రామశర్మ వద్దకు ఒక మనిషి వచ్చి, "బంగారయ్యగారి ఓడ మునిగింది. దానితోపాటు బంగారయ్యా, భార్యా, వారి సంపాదన యావత్తూ మునిగిపోయాయి. నేను అయనను కొనప్రాణంతో ఒడ్డుకు తెచ్చి, మా ఇంటికి చేర్చాను. కాని ఆయన బతకలేదు," అని చెప్పాడు.

ఈమాట విని ఏడుస్తున్న వరాలయ్యను రామశర్మ ఓదార్చాడు. కాని ఆయన ఒక్క విషయం వరాలయ్యతో స్పష్టంగా చెప్పాడు. "నేను మీ తండ్రిలాగా వ్యాపారస్థుణ్ణి కాను. నిన్ను పోషించటం నాకు సాధ్యం కాదు. అందుచేత నీ దారి నువ్వు చూసుకోవలసిందే."

వరాలయ్యకు ఏడుపు వచ్చి, రామశర్మ ఇంటి నుంచి వెళ్ళిపోయాడు. కాని అతనికి తలదాచుకునే చోటు ఎక్కడా దొరకలేదు. తిండి కూడా ఎవరూ పెట్టకపోవటం చేత, వరాలయ్య అభిమానం చంపుకుని తిరిగి రామశర్మ ఇంటికే వచ్చి, భోజనం పెట్టమన్నాడు.



రామశర్మ అతనికి భోజనం పెట్టాడు, కాని ఇలా ఎంతో కాలం జరగదని చెప్పాడు.

ఈమాట విని కృష్ణశర్మకు కోపం వచ్చి, "స్నేహితుడి కొడుకును కష్టసమయంలో ఆ మాత్రం ఆదరించలేరా?" అన్నాడు.

"బంగారయ్య నా స్నేహితుడు. అతను కష్టంలో ఉంటే తప్పక ఆదరించి ఉండేవాణ్ణి. వరాలయ్యకూ, నాకూ సంబంధం లేదు," అన్నాడు రామశర్మ.

"వరాలయ్య మీ కేమీ కాకపోవచ్చు. అతను నా మిత్రుడు. నా మిత్రుడికి ఈ ఇంట్లో గౌరవం లభించదా?" అని కృష్ణశర్మ అడిగాడు.

"ఏమిటి నీ గొప్పతనం?" అన్నాడు రామశర్మ నిరసనగా.

"దేముడికి అర్చన చేసేనందువల్ల పైజారిని దేముడంతవాడుగా గౌరవిస్తాం గద. మహాపండి

తు ధు రావు శర్మ కువూ ర్తు ణ్ణి, అది నాకు గొప్పతనం కాదా?'' అని క ష్ణశర్మ అడిగాధు .

రావు శర్మ ఒక్కనివు షిం ఆలోచించి, ''నీ ప్రశ్నకు సివూ ధానం ఇస్తాన్త . కాని వు ంధు గా నువ్వొకపని చెయ్యాలి. నీకూ, వరాలయ్యకూ ―సవల్తు చేసీన ఇద్దర్తు―సవకులన్తూ పిలిచి, వాళ్ళ చేత వరాలయ్యకు రెండు రోజులపాటు ―సవల్తు చేయ్తి ంచ్తు ,'' అన్నాధు .

క ష్ణశర్మ ఎంతో ఉత్సాహంగా వెళ్ళాడు. వాళ్ళ్ ఇదివరలో ఒక్క పైసా అడగకుండా సివు స్తెసవల్తూ చేసీనవాళ్ళ్, కాని ఇప్పాధు వరాలయ్యన్త గ్త రించి నిర్ల`యంగా వూ ట్లాడి, అటువంటి దరిద్రుడికి సేవలు చెయ్యమని చెప్పేశారు. వాళ్ళ సమాధానానికి ఆశ్చర్య పోయ్తి , క ష్ణశర్మ తిరిగి వచ్చి తన తండ్రికి జరిగినది చెప్పాడు.

రావు శర్మ నవ్వి, ''వాళ్ళ్ సరిగానేచెప్పారు. వరాలయ్యకు వ్యక్తిత్వం లేధు . అతన్తు డబ్బ్త నీడలో ఉన్నంతకాలవ్తూ , తండ్రి డబ్బ్త అతనికి ర` అయ్తి ంది. ఆ డబ్బ్తపోగానే అతన్తు సావూ న్యుడయ్యాడు . రేపినీ గతీ అంతే అవత్తు ంది. నా పాండిత్యం ద్వారా న్తు వ్యాగౌరవం పోంధు తు న్నావూనా ఆస్తి ఆ పాండిత్యవే . అది నీకు సిం క్రవి ంచక పోతే నీ పిసీ అంతే గదా! స్వియ్తు ంక షీ వల్ల ఆర్జించి నదే శాశ్వతం. వ్యాపారరహస్యాలు తెలియ్త ని వాధ్త పెత్ర్యధ్త కాధ్త . విద్యలేని వాధ్త బ్రాహ్మి ణ్తు ధు కాధు ,'' అన్నాధు .

''స్వియ్తు ంక షీ అవసిరవే . అంధ్తు కే వీ ర్త వీ―స్నిహితు డికి చేయ్తు గల సిహాయ్తు ం నేన్తు నా―స్నిహితు డికి చేయ్తు లేకుండా ఉన్నాన్తు . ఇప్పుడు ఏం చెయ్యాలి?'' అని కృష్ణశర్మ అడిగాధ్తు .

''న్తు వ్వ్యు, నీ―స్నిహితుడూ నేను చెప్పిన చోటికి వెళ్ళి, కొన్ని ఏళ్ళపాటు విద్యాభ్యాసిం చెయ్యండి,'' అని రామశర్మ తాము విద్యా భ్యాసిం చేసీనవ్తు ని అశ్రవు ం గురించిచెప్పాధ్త .

కృష్ణశర్మా, వరాలయ్యా రెండు సంపత్స రాలపాటు వ్తు ని ఆశ్రవు ంలో విద్యాభ్యాసిం చేసీ తిరిగి వచ్చార్తు . వరాలయ్య తండ్రి జీవించి ఉండడవే గాక, తన ఆస్తిని వ్యాపా రంలో రెట్టింపిచేశాధ్త . తువు న్తు వూ ర్ఛటానికి రావు శర్మా, బంగారయ్యా కలిసీ పిన్నిన పిన్నా గవే ఇది అని వాళ్ళ్ తెల్తు సి కున్నార్తు .



26

ఆర్య


అజ్ఞాత యువరాజు
విచిత్ర సాహస గాథ

శాంతిపురి శిథిల భవనంలోని నిధులను ఆర్య, మరికొందరు అనుచరుల సాయంతో ఎనంతుడు తరలించుకుని వెళ్ళాడు. తెల్లవారాక అక్కడికి వచ్చిన వీరసింహుడూ, అమరసేనుడూ నిధులు కనిపించక పోవడంతో దిగ్భ్రాంతి చెందారు. అంతలో ఒక బాణం అక్కడికి దూసుకు వచ్చింది. ''ఖజానాలోని నిధులు ప్రజలవి. అవి వారికే ఉపయోగపడాలి!'' అన్న యువరాజు ఆర్య సందేశం ఆ లేఖలో కనిపించింది.

చిత్రాలు: గాంధి అయ్య















అక్కడ వసంతుడు తన అనుచరుణ్ణి జయానందముని వద్దకు పంపాడు.
ఏమిటి సమాచారం మనోహరా?
అమృతపురి మీదికి రేపు దాడి జరపడానికి వీరసింహుడు పథకం వేశాడు.
ఈ సంగతి విన్నావా ఆర్యా? దీన్ని ఎలాగైనా అడ్డుకోవాలి.
మావాళ్ళు ఇప్పటికే శాంతిపురిని చేరుకున్నారు.
వసంతుడు ఎక్కడున్నాడు?
ఆయన ఆర్యను వెంటబెట్టుకు రమ్మన్నాడు. ఆర్య ఎవరు?
ఇతడే ఆర్యా!
మునివర్యా, అతడు నా కోసం వచ్చాడు. అతని వెంట వెళతాను.
దుర్మార్గులనుంచీ, దురాక్రమణదారుల నుంచీ రాజ్యాన్ని రక్షించాలి.
జగన్మాత కనకదుర్గ నిన్ను సర్వవేళలా కాపాడగలదు. వెళ్ళి విజయంతో తిరిగిరా నాయనా!
అంతా తమ ఆశీర్వాద బలం మునివర్యా!
ఆర్య, మనోహరుడు అక్కడి నుంచి బయలుదేరారు. అంతలో చిలుక ఎగురుతూ వచ్చింది.
నా లేఖను తెలియజేస్తావా?


చిలుక వచ్చి ముని భుజం మీద వాలింది.
సుఖదేవుడు వస్తున్నాడా?


సామంతరాజు సుఖదేవుడు ఆశ్రమాన్ని సమీపించాడు.
నమస్కారం, మునివర్యా!
రా రా, నీకో ముఖ్యవిషయం చెప్పాలి!



శిథిల ఖజానా భవనంలోని నిధులు వీరసింహుడి వశం కాకుండా ఆర్యా, వసంతుడు అడ్డుకున్నారు. ఇప్పుడు ఆ నిధులు తిరుగుబాటుదారుల వద్ద ఉన్నవని వీరసింహుడు భావిస్తున్నాడు.
దానికి ఇప్పుడేం చేయాలని పథకం వేస్తున్నాడు? ఆర్య ఎక్కడ?


అమృతపురిపై దాడిచేసి, తిరుగుబాటుదారులను రూపుమాపాలని వీరసింహుడు పథకం వేశాడు. వసంతుడు తన అనుచరులతో ఇప్పటికే శాంతిపురిలో ప్రవేశించాడు. ఆర్యా నాయకత్వం వహించి తమను నడిపించాలని వాళ్ళు ఆశిస్తున్నారు.
అప్పుడు ఎదురుదాడి తప్పదు కదా?


ఉన్నట్టుండి ముని దీర్ఘాలోచనామగ్నుడయ్యాడు.
ఆర్యా తప్పకుండా....



సుఖదేవుడు లేచి నిలబడ్డాడు.
ఆర్యను గురించి విచారం నీకువద్దు. తప్పక అతడు విజయం సాధించగలడు. వీరసింహుడు లేనప్పుడు నువ్వు నీ అనుచరులతో రాజభవనాన్ని ముట్టుముట్టాలి.
చిత్తం మునివర్యా! అలాగే చేస్తాను. యువరాజు పతకం గురించి....


దానిని ఎప్పుడు ఆయనకు అప్పగించాలి?
సమయం వస్తే అంతా అదే జరుగుతుంది. ఆర్య తన సంపదలన్నింటినీ తిరిగి పొందే రోజు అట్టే దూరంలో లేదు.


మునివర్యా, యువరాజు క్షేమం కోరి సుకన్య నిరంతరం ప్రార్థనలు జరుపుతున్నది.
ఆమె ఎక్కడున్నా, అతడి రక్షణ ఉంటుంది.


సుఖదేవుడు అక్కడినుంచి బయలుదేరాడు.
నేను చెప్పిన సంగతి గుర్తుంచుకో!
చిత్తం మునివర్యా, భవనాన్ని పట్టుకుంటాను.


ఆర్యను వసంతుడి వద్దకు తీసుకువెళ్ళారు.
నేను వచ్చాను వసంతా!
నీకోసమే ఆత్రుతతో ఎదురు చూస్తున్నాం యువరాజా!


వీరసింహుడు, సైనికులతో నదిని దాటే పనిలేకుండా ఈ మార్గం గుండానే వస్తున్నాడు.
మనం వీరసింహుణ్ణి, సేనాధిపతి నుంచి దూరం చేసి ఒంటరివాణ్ణి చేయాల.


ఒక అనుచరుడు వాళ్ళ దగ్గరికి వచ్చాడు.
వసంతా! ఇప్పుడే సైనికుల అడుగుల చప్పుడు వినిపిస్తోంది. సైనికులు కొండ కనుమను సమీపిస్తున్నారు.
వాళ్ళను మనం అక్కడే మాటువేసి ఎదుర్కోవాలి
కనుమను అడ్డుకోమని మనవాళ్ళను ఆజ్ఞాపించు.



అనుచరులు నిర్ణీత స్థానాలకు చేరడం వసంతుడూ, ఆర్య పర్యవేక్షించారు.
రా వసంతా, వెళదాం, రా!
నేను సిద్ధంగా ఉన్నాను యువరాజా!
-(ఇంకావుంది)

మానవ నిర్మిత మహాద్భుతాలు

తాజ్ మహల్



తాజవు హిలవు స దేశిమిఅద్భుతాలలో అగ్రగణ్యమైనది వూ త్రవే గాక, రః కాలమీుప్రిపించాద్భుతాలలో ఒకటిగా ఎంచబడు తు న్నది.

అక్బరు కాలంలో మొగలు చక్రవర్తుల రాజనివాసం ఢిల్లీనుంచి ఆగ్రాకు మారింది. అటు తరవాత అక్బరు మనుమడైన షాజహాన్ భార్య ముంతాజ్ మహల 1631లో చనిపొతూ, తన ఆఖరు కోరికగా భర్తను తిరిగి పెళ్ళాడవద్దనీ, తన పేరు చిరస్థాయిగా ఉండే కార్యం ఏదైనా చేయమనీ కోరింది. షాజహాన్ ఈ రెండు కోరికలూ చెల్లించాదు. ఆయు న తిరిగి పేళ్ళాడలేదు, తన భార్యకు స్మారకచిహ్నంగా అపూర్వమైన తాజవు హిల కట్టడాన్ని నిర్మించాదు.

దీని నిర్మాణం గు రించి ఒక ప్రాచీన పిర్షియు ను గ్రంథంలో ఒక పిట్కిటికథ ఉన్నది. తాను తలపెట్టిన కట్టడానికి పథకం తయారుచేయగలవాడి కోసం ఆయన దేశమంతటా వెతికించాడట. చివరకు ఆయు నకు ఒక వ ద్ధ తపిస్వీ దొరికాడట. ఆయు న హి చనప్పైబక శిల్పిచేత ఏదో వూ లిక తినిపీంచార్ఋ. దాన్ని తిన్న శిల్పి తాజ వు హిల పిథకం తయూ ర్ఋ చేసీ స్వి హితప్పీ పిడిపొయూ డట.

ఏమైనప్పటికీ తాజ్ మహల నిర్మాణం 22 ఏళ్ళ సాగిది. అసింఖ్యాకుల్సైన పినివాళ్ళ్ళ దాన్ని నిర్మించార్ఋ. దాని నిర్మాణానికి 3 కోట్ల ర్ఋ పాయ్ఋ లు వ్యయు వు ల్ఋ ంది. 1653 నాటికి అది పై ర్తి అల్ఋ ంది. 1666లో షాజహాన కూడా చనిపొయూ ఢ్ఋ. అయు నను కూడా తాజ వు హి ల లోనే, భార్యపిక్కన సివూ ధిచేశార్ఋ.

తాజ వు హిల తెల్లని పాలరాతితో కట్టినది. దాని నిడివి 130 అడు గు లు; ఎత్తు ిఞ వూ ర్ఋ 200 అడుగులు. యమునానది ఒడ్డున ఉన్న ఈ కట్టడం చుట్టూ అందమైన సైప్రెస తోట లున్నాయి. వెన్నెలలో చూస్తే ఈ కట్టడం అతిలోక రమణీయంగా ఉంటుంది.


విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

విజ్ఞాన వీచికలు :

తిమింగిలం ఎముకపై చిత్రాలు

19వ శతాబ్దంలో నౌకలు నడవడానికి ఇప్పటిలా యంత్రాలు ఉపయోగించేవారు కాదు. అందు వల్ల నావికులు నౌకలు నడపిడానికి, గమ్యస్థానం చేరడానికి సముద్రం మీద వీచేగాలుల మీదే ఆధార పడి ఉండేవారు. అప్పుడు తిమింగిలాల వ్యాపారం కూడా తారాస్థాయిలో ఉండేది. అందు వల్ల నావికులు నౌకలలో సముద్ర మధ్యంలో రోజుల తరబడి ఉండి పోవలసి వచ్చేది.

సముద్రం మధ్య మాట్లూ ఏమీ తోచనప్పుడు, నావికులు తిమింగిలాల పేద్దవడ ఎముకలను సేకరించి, వాటి మీద చిత్రాలు చిత్రించేవారు. వీటిని 'స్క్రీమ్ షా' అనేవారు.



స్క్రీమ్ షా చిత్రించడానికి మొదట తిమింగిలం ఎముకను నున్నగా అద్దంలా మెరిసే వరకు పాలిష్ చేసేవారు. ఆ తరవాత పదునైన కత్తితోగాని, సూది మొనతోగాని దాని మీద చిత్రాన్ని చెక్కేవారు. ఆ తరవాత ఆ గాడిలో రంగుల సీరాను నింపేవారు. చివరగా అదనంగా ఉన్న సీరాను తుడిచేసేవారు.

ఆనాటి నౌకాయానం గురించి, నావికుల స్థితి గతుల గురించి తెలుసుకోవడానికి ఈ 'స్క్రీమ్ షా'లు ఉపయోగపడతాయి.

మన పరిసరాలు :

ఒకే చేపలో నాలుగు



'పోర్చుగీస్-మ్యాన్-ఆఫ్ వార్' అన్న వాక్యం చదవగానే మీకేమనిపిస్తుంది? అదేదో యుద్ధ నౌక అనే భావం స్ఫురించవచ్చు. అదేం కాదు. ఇది లోతైన సముద్ర జలాలలో నివసించే అపాయకరమైన ప్రాణి. ఇది మామూలుగా వెచ్చటి నీళ్ళలో నివాసముంటుంది.

జెల్లీ చేప కుటుంబానికి చెందిన ఈ జంతువు నిజానికి ఒకటి కాదని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. బాగా పరిణతి చెందిన నాలుగు రకాల పాలిప్స్ సముదాయం ఇది అని అంటారు. పాలిప్స్, కోలెంటిరేట్ జంతువుల కూటమికి చెందినవి. స్థూపాకార శరీరాలతో, పొడవాటి మీసాలతో చుట్టబడిన నోళ్ళుగల జంతువులు ఇవి.

వెన్నెముకలేని ఈ జంతువులు సముద్ర జలాలపైతేలుతూ కనిపిస్తాయి. సముద్ర జలాలపై వీచే గాలులకు అనుగుణంగా తమ శరీర ఆకృతులను మార్చుకుంటూ ఇవి నీళ్ళ మీద ప్రయాణం చేస్తాయి.

ఇవి తమ నీలం రంగు దారాల్లాంటి పొడవాటి మీసాలతో ఎదుర్పడే ప్రాణులను కుడతాయి.

ఇవి కుడితే దద్దులు పుడతాయి. వాపులు వస్తాయి. ఒక్కొక్కసారి శ్వాసక్రియను కూడా దెబ్బతీసి గుండె ఆగి పోయేలాగా చేస్తాయి.

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

మీకు తెలుసా?

పుస్తకాల భోగట్టా

మీరొక పుస్తకాన్ని తీసి వెనకవైపు తిప్పిచూశారంటే, అట్ట మీద ఐ.ఎస్.బి.ఎన్-80-6001-33-4 పద్ధతిలో నంబరు కనిపిస్తుంది. అది ఆ పుస్తకం చిరునామా అంటే మీరు నమ్మగలరా?

నమ్మినా నమ్మకపోయినా ఇది నిజం! ఐ.ఎస్.బి.ఎన్ అంటే ఇంటర్నేషనల్ స్టాండర్డ్ బుక్ నంబరింగ్ సిస్టమ్. పుస్తకాలకు నంబరు వేయడానికి వీటిని ఉపయోగిస్తారు.

ప్రచురణకర్త ఒక పుస్తకాన్ని ఇన్ని కాపీలు ప్రచురిస్తాడంటే, దానిని గుర్తించడానికి ఆయన ఒక నిర్దిష్ట సంఖ్యను ఉపయోగిస్తాడు. ఈ సంఖ్యలో అంటే నంబర్ కోడ్‌లో పదిస్థానాలు ఉంటాయి.

మొదటి భాగం, పుస్తకం ప్రచురింపబడిన దేశాన్ని గుర్తించడానికి ఉపయోగపడుతుంది. రెండవ భాగం పబ్లిషర్‌ను, మూడవ భాగం పుస్తకం పేరునూ గుర్తించడానికి ఉపయోగపడతాయి. నాలుగవ భాగాన్ని చెక్ డిజిట్ అంటారు.



మన దేశం క్విజ్

మన స్వాతంత్ర్యోద్యమంలోని కొన్ని ముఖ్య ఘట్టాలను గుర్తు చేసుకుందాం.



1. జనవరి 26 గణతంత్ర దినం ఎలా అయింది?

2. భారత స్వాతంత్ర్య చట్టాన్ని బ్రిటిష్ పార్లమెంటు ఎప్పుడు ఆమోదించింది?

3. బొంబాయిలోని రాయల్ ఇండియన్ నేవీలో జరిగిన తిరుగుబాటు భారత దేశంలోని బ్రిటిష్ ప్రభుత్వ పునాదులను కదిలించిందని వర్ణిస్తారు. మరి అది ఎప్పుడు జరిగింది?



4. మొట్టమొదటి సారిగా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఒక ముస్లిం ఎప్పుడు ఎన్నిక అయ్యాడు? ఆయన ఎవరు?

5. వైస్రాయ్ లార్డ్ ఇర్విన్ ఆగ్రహంతో 'టీ కప్పులో తుఫాను,' అంటూ ఈసడించిన మన స్వాతంత్ర్యోద్యమ సంఘటన ఏది?

(సమాధానాలు 70వ పేజీలో)

ఫోటో వ్యాఖ్యల పోటీ

ఈ ఫొటోలకు ఒక్క మాటలోగాని, చిన్నవాక్యంలోగాని వ్యాఖ్యలు రాయగలరా? రెండు వ్యాఖ్యలకూ సంబంధం ఉండాలి.



MAHANTESH C. MORABAD



SPHOORTHY REDDY V.H.

వ్యాఖ్యలను కాంపిటీషన్ పోస్టుకార్డు పైన రాసి ఈ నెల 25వ తేదీలోగా మాకు అందేలా పంపాలి. పోటీ ఫలితాలు అక్టోబర్ 2005 సంచికలో ప్రచురిస్తాం. ఉత్తమమైన వ్యాఖ్యకు రూ. 100 బహుమానం.

ఫొటో వ్యాఖ్యల పోటీ: చందమామ, 82, డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ, ఈకాట్టుతాంగల్, చెన్నయ్ - 600097.

అభినందనలు

జూన్ నెల పోటీ ఫలితాలు

ఎమ్. రవి
మ్యూజిక్ కాలేజి
65-16-17, ద్వారకానగర్
గౌరీశంకర వీధి,
కాకినాడ - 533 003 (ఆం.ప్ర)



మొదటి ఫొటో : చదువు బరువు!
రెండవ ఫొటో : బతుకు తెరువు!!

సమాధానాలు :

1. భారత రాజ్యాంగం 1950 జనవరి 26, నుంచి అమలులోకి వచ్చింది.
2. 1947 జూలై 18.
3. ఫిబ్రవరి 1946.
4. 1887 మద్రాసు సమావేశంలో. బద్రుద్దీన తియాబ్జీ.
5. 1930లో జరిగిన గాంధీజీ దండియాత్ర.

Printed and Published by B. Viswanatha Reddi at B.N.K. Press Pvt. Ltd., Chennai - 26 on behalf of Chandamama India Limited, No. 82, Defence Officers Colony, Ekkatuthangal, Chennai - 600 097. Editor: B. Viswanatha Reddi (Viswam)

చమురు కథ



వీణ సైన్సు పాఠ్యపుస్తకంలో పెట్రోలియం–దాని ఉపయోగాలు అనే ఒక పాఠం ఉంది. అందులోని విషయాలను ఆసక్తికరంగా వివరించగలడన్న ఉద్దేశంతో ఉపాధ్యాయుడు, చమురు శుద్ధీకరణ రంగంలో పనిచేస్తున్న దాస్ అనే ఇంజనీరును ఉపన్యసించడానికి ఆహ్వానించాడు.

"మనం నిత్యజీవితంలో 'శక్తి' అనే మాటను తరచూ వింటూ ఉంటాం. ఆ మాటకు వస్తే, శక్తి లేకుండా బతకలేం. ఏ పనీ చేయలేం. మన శరీరాలు ఎదగడానికి కూడా శక్తి కావాలి," అంటూ ఉపన్యాసాన్ని ప్రారంభించిన దాస్ కొంతసేపు ఆగి, "మనకు అనేక వనరుల నుంచి శక్తి లభిస్తోంది. వాటిలో చాలా ముఖ్యమైన వనరు చమురు. భూమి పైపొరలో, చాలా లోతున చమురు నిక్షిప్తమై ఉన్నది," అన్నాడు.

"భూగర్భంలోకి చమురు ఎలా చేరింది?" అని అడిగాడు రాహుల్ అనే విద్యార్థి. దాస్ చిన్నగా నవ్వి, "లక్షలాది సంవత్సరాలకు పూర్వం భూమి ఉపరితలంలో రకరకాల చెట్లూ, జంతువులూ ఉండేవి. అవి మరణించినప్పుడు, వాటి అవశేషాలు భూమి మీది మట్టి, రాళ్ళు మొదలైనవాటి పొరలతో కప్పబడేవి. ఈ పొరలు పుట్టించే ఒత్తిడి, వేడి కారణంగా అవి క్రమేణా ముడిచమురుగా మారిపోయాయి," అని వివరించాడు.

"ఈ చమురు భూమి ఉపరితలంలో అక్కడక్కడ కొద్ది కొద్దిగా ఉబికిరావడం గమనించి భూగర్భంలో చమురు నిక్షేపాలు ఉన్నాయని గ్రహించేవారు. అయితే, ఇప్పుడేమో పైనుంచి భూగర్భంలోకి డ్రిల్లింగ్ ద్వారా పెద్ద పెద్ద బోరింగ్ పైపులను పంపి పరిశోధించి చమురు నిల్వలను కనుగొంటున్నారు. దురదృష్టవశాత్తు మనదేశంలో చాలా తక్కువ చమురు నిక్షేపాలే ఉంటున్నాయి. అందువల్ల మనం చమురు కొనుగోలుకు చమురు నిక్షేపాలు సమృద్ధిగా ఉన్న సౌదీ అరేబియా లాంటి దేశాల మీద ఆధారపడవలసి ఉన్నది," అంటూ ఉపన్యాసాన్ని ముగించిన దాస్, "మనం చమురును ఎందుకు వృథా చేయకూడదో ఇప్పుడు అర్థమయింది కదా?" అని అడిగాడు.

"బాగా అర్థమయింది," అన్నారు పిల్లలందరూ ఒక్కసారిగా.

CHANDAMAMA(TELUGU)
REGD. NO. TN/PMG(CCR)-590/03-05
REGD.WITH REGISTRAR OF NEWSPAPER FOR INDIA NO.1114/57
LICENSED TO POST WITHOUT PREPAYMENT NO.374/03-05 FOREIGN WPP NO.374/03-05
AUGUST 2005